నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 10, జనవరి 2025 16 పేజీలు




## మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

6వ పేజీలో...





# ముక్కోటికి.. ముస్తాబు

## వైష్ణవ ఆలయాల్లో ఏర్పాట్లు సిద్ధం

- ఉత్తర ద్వారా దర్శనం చేసుకోనున్న భక్తులు
- ఉపవాస దీక్షలు ఆచరించనున్న భక్తులు
- మూడు కోట్ల దేవతలతో దర్శనం
- హాలాహలం అమృతం పుట్టింది నేడే
- వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు వైష్ణవాలయాలు ముస్తాబయ్యాయి. ధనుర్మాసంలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. ప్రస్తుతం వైష్ణవాలయాల్లో ధనుర్మాస వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే నేడు ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయాల కమిటీల సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపి వేడుకలను భక్తశ్రద్ధలతో నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిపేలా వైష్ణవాలయాల నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టారు. రెండు రోజులుగా ఇదే పనిలో ఉన్నారు.



సంవత్సరంలో 24 ఏకాదశలు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనస్సులో ప్రవేశించిన మంత్రం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం



2వ పేజీలో...

## వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

- లేక పోతే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ హనుమంత రావు
- ముగ్గురు సిబందికి షోకాజ్ నోటీసులు జారీ

బొమ్మల రామారం, జనవరి 9: ప్రభాతవార్త

వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది




# అడ్డగోలు.. రిజిస్ట్రేషన్లు

- అక్రమార్కులకు బిగుస్తున్న ఉచ్చు
- రంగంలోకి దిగిన విజిలెన్స్ శాఖ
- కూపీ లాగడంతో బట్టబయలు అవుతున్న అక్రమాలు
- సెలవుపై వెళ్లేందుకు సిద్ధమౌతున్న సబ్ రిజిస్ట్రార్లు
- యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ కారాలయంలోనే తిష్ట వేసిన విజిలెన్స్ అధికారుల బృందం

2 లో..

భువనగిరి, ప్రభాతవార్త : నిబంధనలను విస్మరించి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజిస్ట్రార్లకు ఉచ్చులు బిగుస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. దాని పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట, మోత్కూరు, చౌటుప్పల్, రామన్నపేట, భువనగిరి, బీబీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఫామ్ లాండ్స్ ముసుగులో కొంత మంది రియల్ వ్యాపారులు నిబంధనలను తుంగలో తొక్కడంతో పాటు అందిన కాడికి దోచుకుంటూ ప్రభుత్వానికి చెందాల్సిన రాయల్టీని ఒకవైపు ఎగవేస్తూ మరోవైపు వ్యవసాయ భూములను గుంటలుగా మార్పిడి చేస్తూ అవే భూములను ధరణి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వ్యవసాయేతర భూములుగా మార్చుతూ ప్రభుత్వ ఆదాయానికి రూ.కోట్లు గండి కొడుతున్నారు.

వాస్తవంగా డిసెంబర్ 29, 2000సం.రంలో జారీ చేసిన ప్రభుత్వ మెమో నెంబర్ 257 ఉత్తర్వులకు లోబడి రిజిస్ట్రేషన్ చేయాలంటూ

## పోలీసుల వేధిపులతో.. యువతి ఆత్మహత్య

### బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగిన బంధువులు

రామన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త

దొంగతనం చేశావంటూ అభం శుభం తెలియని యువతి పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడంతో మనస్థాపానికి గురైన సదరు యువతి ఆత్మహత్య



2వ పేజీలో...

# ముక్కోటికి ముస్తాబు

**(మొదటి పేజీ తరువాయి..)**

మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. నేడు వైకుంఠ వాకిళ్లు తెచ్చుకొని ఉంటాయి. వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తులు వేకువజామునుండే సిద్ధంగా ఉంటారు. వేకువజామున తలంటు స్థానాలను ఆచరించి ఉత్తర ద్వార దర్శనానికై ఆలయాలకు వెళ్తారు. ఈ క్రమంలోనే ఆలయాల నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. నేడు మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. అందుకే ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చింది. ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానం. ఎంతో పవిత్రతను సంతరించుకుంది. ముక్కోటి ఏకాదశి రోజే ఆలాహాలం, అమృతం రెండూ పుట్టాయి. పరమేశ్వరుడు నేడు ఆలహాలాన్ని మింగాడు. అదేవిధంగా మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునుడికి ఈ రోజే ఉపదేశించాడని చెబుతుంటారు. విష్ణు పురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్న మహావిష్ణువు వారికోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడు. వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠ ప్రవేశం కల్పించాలని వారు కోరారు. ఈ క్రమంలో నేడు వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో ఉత్తర ద్వారాలు దేవాలయాల్లో మూసి ఉంచుతారు. నేడు భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భగవంతుని కృపకు పాత్రులవుతారు. అంతేకాకుండా మహావిష్ణువు నుంచి ఉద్భవించిన శక్తి మురా అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. మురా అనే రాక్షసుడు దురాగతాలు భరించలేక దేవతలు విష్ణు వు శరణు వేడారు. ఈ క్రమంలో విష్ణువు మురా అనే రాక్షసుడు తో తలపడి సంహరిస్తాడు. అంతేకాకుండా ఏకాదశి రోజున ఉపవాసం ఉన్నవారికి వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరం ఇచ్చాడు. ఉపవాసాలు జాగరణ చేస్తే ముక్తికి మార్గము ఏర్పడుతుందని భక్తులు భావిస్తారు. నేడు జాగరణతో పాటు ఉపవాస దీక్షలను ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ఉత్స వాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. వేణుగోపాల స్వామి ఆలయంలో మహావిష్ణువు వేణుగోపాలుడు అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తాడు. ఆలయ నిర్మాణంలో ఉత్తర ద్వారం ఉండడంతో వైకుంఠ ఏకాదశి రోజు స్వామివారిని ఈ ద్వారం ద్వారానే దర్శనం చేసుకుంటారు. సూర్యాపేటలో వివిధ దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి ఉత్స వాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నేడు నిష్ట నియమాలతో వ్రతాలను ఆచరిస్తారు. పూజా మందిరాలను శుభ్రపరిచి పసుపు కుంకుమలు తోరణాలు ముగ్గులతో అలంకరిస్తారు. ఓం నమో నారాయణ అనే మంత్రాన్ని 108 సార్లు జపించి అనుకున్న కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కావాలని విష్ణువును వేడుకుంటారు. ఆలయాల్లో భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు నిర్వాహకులు చేశారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా వైష్ణవాలయాలు ముక్కోటి ఏకాదశి వేడుకలకు ముస్తాబయ్యాయి.

# అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

స్పష్టమైన ఆదేశాలు జారీ అయినా అవేమి పట్టించుకోకుండా కాసులకు కక్కుర్తికి అలవాటు పడిన కొంత మంది సబ్ రిజిస్ట్రార్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అనధికారిక వెంచర్లల్లో అడ్డగోలిగా రిజిస్ట్రేషన్లు చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులకు చిక్కి ఏకంగా యాదగిరిగుట్ట ఇంచార్జీ సబ్ రిజిస్ట్రార్ పి.గోపి సస్పెన్షన్‌కు గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. రాజదానికి యాదాద్రి భువనగిరి జిల్లా సమీపంలోనే ఉండటంతో పాటు, తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనర్సి ంహాస్వామి పుణ్యక్షేత్రం పరిధిలో భూముల ధరలు అమాంతంగా పెరుగుతుండటంతో ఈ ప్రాంతంపై రియల్ మాఫియా కన్నేసింది. ఇదిలా ఉండగా అధికారిక అనుమతులు పొంది వెంచర్లు నిర్వహించాల ంటే ప్రజల అవసరాల నిమిత్తం పది శాతం భూములు వదిలిపెట్టడంతో పాటు ఇతర ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుండంతో రియల్ మాఫియా చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని అటు తహశీల్దార్లకు కాసులు ఎరవేస్తూ ఫామ్ లాండ్స్ ముసుగులో గుంటలుగా భూములను పట్టాల మార్పిడి చేస్తూ ఒక చేతితో నాలా కన్వర్షన్ చేస్తూ మరో చేతితో సబ్ రిజిస్ట్రార్లకు అమ్యామ్యాలు ఇస్తూ దొడ్డి దారిన గజాలుగా అనధికారిక వెంచర్లల్లో పా ్లట్ల విక్రయాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఈ పరిస్థితి మోత్కూరు, యాదగిరిగుట్ట, బీబీనగర్, భువనగిరి, రామన్నపేట సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయాల పరిధిలో జోరుగా కొనసాగుతుంది. నిబంధనలను విస్మరించి అడ్డగోలుగా అనధికారిక వెంచర్లల్లో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులకే అడ్డంగా బుక్కైన ఇంచార్జీ సబ్ రిజిస్ట్రార్ నిర్వాహకంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా పరధిలో గుంటలుగా భుములను మార్చుతూ అక్రమ రిజిస్ట్రేషన్లకు తెర లేపిన వైనంపై కూపీ లాగేందుకు రాష్ట్ర విజిలెన్స్ శాఖ రంగంలోకి దిగింది. యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జనవరి 1వ తేదీ నుంచి డిసెంబర్ 31, 2024 మధ్య కాలంలో 19391 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్ చేశారు. వీటిపై సమగ్ర విచారణ జరిపేందుకు విజిలెన్స్ శాఖ అధికారుల బృందం గురువారం సాయంత్రం పొద్దుపోయేంత వరకు యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మకాం వేసి అక్రమాల పర్వాన్ని వెలికి తీస్తున్నారు.

యాదగిరిగుట్టలో చోటు చేసుకున్న అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రభుత్వానికి చెందాల్సి న ఆదాయాన్ని ఎగవేయడంతో పాటు నిబంధనలను తుంగలో తొక్కుతూ రిజిస్ట్రేషన్ల పర్వాన్ని కొనసాగిస్తున్న తహశీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల నిర్వాహకంపై ఉక్కుపాదం మోపాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ కావడంతో ఎక్కడా తమ మెడకు ఉచ్చు బిగించుకుంటాయోనని కొంత మంది సబ్ రిజిస్ట్రార్లు దీర్ఘకాలిక సెలవులపై వెళ్లేందుకు సిద్ధమౌతున్నట్లు సమాచారం.

# యువత క్రీడలవైపు దృష్టిసారించాలి

**చింతపల్లి, జనవరి9, ప్రభాతవార్త:**

యువకులు చెడు వ్యసనాలవైపు మళ్లకుండా క్రీడలవైపు దృష్టి సారించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ ధనరాజ్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్రంవారి సౌజన్యంతో చైతన్య మహిళామండలి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండురోజులపాటు జరిగన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు గురువారంనాటికి ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సి పాల్ ధనరాజ్ హాజరై విజేతలకు బహుమతులు, క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ 100మీటర్లు, 200 మీటర్లు, షటిల్ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం బాధ్యులు కొండా నాయక్, కిరణ్‌కుమార్, కళాశాల అధ్యాపకులతోపాటు వివిద యూత్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం

**నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త**

విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే విజయం సాధిస్తారని హార్ట్ ఫుల్ నె స్ నిర్వాహకులు నారాయణ లక్ష్మీనరసింహ చారి అన్నారు . ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా ప్రజలకు ఒత్తిడిని నివారించి ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు సిద్ధమయ్యేలా అవగాహన కల్పించారు . పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళనకు గురికావద్దని ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని కోరారు. ఒత్తిడితో ఇబ్బందులకు గురికా వద్దన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ బి విజయ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలి: జిల్లా విద్యాధికారి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 9:**

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి అన్నారు. గురువారం వేదాంత పాఠశాల ప్రథామ వార్షికోత్స వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. వార్షికోత్స వ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్క ృతి కార్యక్రమాలను నిర్వహించగా పలువురిని అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బండారు ప్రసాద్, వెంకటరెడ్డి, సింహాద్రి, పాఠశాల వ్యవస్థాపకులు మాదాసు అనితారాణి, కరస్పాండెంట్ మాదాసు భరత్ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా సముద్రాల నగేష్

**చింతపల్లి, జనవరి9, ప్రభాతవార్త:**

చింతపల్లి మండల బిజెపి మండల అధ్యక్షుడిగా సముద్రాల నగేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ కట్టా సుధాకర్‌రెడ్డి గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . బిజెపితోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాల్లో బిజెపిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బూతు అధ్యక్షులు, బిజెపి క్రియాశీల సభ్యులకు, జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ కట్టా సుధాకర్‌రెడ్డి, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని, ఎంత మంది సిబ్బంది ఆబ్సె ంట్ అయ్యారని ఆరా తీశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను పరిశీలించారు. ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించి , ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఏ ఏ పేషెంట్లు వస్తున్నారని వైద్య సిబ్బందిని కలెక్టర్ అడగ ా, జలుబు, దగ్గు వచ్చిన వారు వస్తున్నారని మెడికల్ ఆఫీసర్ తెలిపారు . మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు . ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు డిసె జరుగుతున్నాయని ఆరా తీశారు. డిసెంబర్ నెలలో 44 ఈడీడీలు నమోదు కాగా ఏడు డెలివరీ చేయడంపై అటు అధికారులను గర్భిణీలు డెలివరీ కోసం ప్రైవేట్ హాస్పటల్ కు ఎందుకు వెళ్తున్నారని పేషెంట్ కుటుంబ సభ్యుల కు కలెక్టర్ ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు . ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య సిబ్బంది లో అలసత్వం వహించిన డాక్టర్ హర్ష, ల్యాబ్ టెక్నీషియన్ మమత ఎం పి హెచ్ ఎస్ సుమతి షోకాస్ నోటీసులు అందజేశారు ఆసుపత్రిలో ఉన్నవార్డు లను కలెక్టర్ పరిశీలించారు. హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుమలత ,సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల వేధింపులతో యువతి ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసుకున్న ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. మృతురాలి భర్త రాపోలు నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మృతునాలైన రమ్య ఆమె భర్త నరేష్ దంపతులు ఈ నెల ఐదున హైదరాబాదులోని హయత్ నగర్ లో రామానుజ కాలనీకి చెందిన మేలుడి మానస సునీల్ ల కుమారుడి పుట్టినరోజు ఫంక్షన్కు పిలవడంతో అక్కడికి ఈ ఇరువురు భార్యాభర్తలు వెళ్లారు అక్కడికి వెళ్లిన అనంతరం ఫంక్షన్ పూర్తయిన తర్వాత సమయం రాత్రి వడంతో మానస సునీల్ అభిప్రాయం మేరకు వీరితోపాటు మరికొందరు బంధుమిత్రులు అక్కడే బస చేయాల్సి వచ్చింది. ఇదే ఫంక్షన్కు జంగిలి మురళి వారి కుటుంబ సభ్యులు రాగా మరుసటి రోజు అయినా ఆరవ తేదీన వారు తెచ్చుకున్న బ్యాగులో బంగారం పోయిందని రమ్య పై హయత్ నగర్ లోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. దీంతో అక్కడి ఎస్ఐ రమ్యపట్ల తీవ్రమైన దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రమ్య సిరిపురం గ్రామానికి వచ్చిన అనంతరం గురువారం వేకువ జామున నైట్ ఆఫ్ అనే రసాయనాన్ని సేవించి ఆత్మహత్య చేసుకుంది. తన భార్య మరణానికి కారణమైన మురళి దంపతులపై అలాగే చేయని నేరాన్ని ధ్రువీకరించకుండానే రమ్య పై తీవ్రమైన వేధింపులకు గురి చేసిన హయత్ నగర్ ఎస్సై పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నరేష్ వారి బంధువులతో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై గురువారం బైఠాయించి ధర్నాకు దిగారు. స్థానిక సీఐ వెంకటేశ్వర్లు వారికి సర్ది చెబుతూ ఉన్నతాధికారులకు తెలియజేసి బాధ్యులపై చర్యలు చేపట్టేలా చేస్తామని వారు చేస్తున్న ధర్నాను విరమింపజేశారు

# మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి : ఎస్సై సతీష్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 9:**

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, మహిళలు సమాజంలో సగభాగమని వారి చైతన్యం తోటే సమాజాభివృద్ధి జరుగుతుందని హాలియా ఎస్సై సతీష్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు అన్నారు. గురువారం హాలియాలోని పేరూరు రోడ్డులో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి రంగవల్లి పోటీలో మహిళలు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉత్సా హంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని సమాజంలో స్త్రీలపై జరుగుతున్న ఆకృత్యాలను ఎండగట్టే విధంగా ప్రతి మహిళ ఉద్యమించాలన్నారు. అనంతరం మొదటి బహుమతి గాయత్రీ కి 5016 రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో బచ్చు సతీష్ , నోముల మహేష్, రేవల్లి వెంకటేశ్వర్లు, హుస్సే న్, శంకర్ , బచ్చు వెంకన్న, లింగయ్య, మహేష్, శివయ్య, రంగయ్య, పాపయ్య ల్గొన్నారు.

# పండగకు ఊరెళ్లేవారు జాగ్రత్తలు పాటించండి

**సాగర్ సర్కిల్ సి.ఐ బిస న్న**

**విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకండి**

**సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 9** సంక్రాంతి పండుగను ఆంధ్రతో పాటు తెలంగాణలోనూ అత్యంత వైభవంగా జరుపుకుంటారు. వృత్తి, ఉద్యోగ రీత్యా ఏ ప్రాంతాల్లో స్థిరపడినవారైనా ఈ పండగలకు మాత్రం స్వగ్రామాలకు వెళ్తారు.మరోవైపు ఇదే అదనుగా దొంగలు రెచ్చిపోతుంటారు. ఈ నేపథ్యంలో ఇంటికి తాళంవేసి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని నాగార్జున సాగర్ సర్కిల్ సి.ఐ బిసన్న సూచించారు. పోలీసులు తీసు కుంటున్న చర్యలకు తోడు, ప్రజలు సహకరిస్తేనే చోరీల నివారణ సాధ్యమవు తుందన్నారు.పండుగకు ఊరెళ్లే వారికి ఆయన పలు సూచనలు చేశారు.ఊరెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచొద్దు ఆభరణాలు, నగదు తదితరాలను వెంట తీసుకువెళ్లడమో.. బ్యాంకు లాకర్లలో దాచడమో చేయాలి. పొరుగువారికి తమ ఇంటివైపు గమనించాలని కోరాలి.అత్యవసర సమయాల్లో సంప్రదించడానికి చుట్టుపక్కలవారికి ఫోన్ నంబర్ ఇచ్చి, వారి నంబర్ తీసుకోవాలి.ఏమాత్రం అనుమానం వచ్చినా తమకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేయాలి. బస్సులు,రైళ్లలో ప్రయాణించే సమయంలోనూ దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలి.మహిళలు పండగలకు బంగారు ఆభరణాలు ధరించి వెళ్తుంటారు. ఆ సమయంలో చైన్ స్నాచింగ్లు జరిగే అవకాశం ఉంటుంది. చిన్న పిల్లలకు బంగారు ఆభరణాలు వేసి బయటకు పంప కూడదన్నారు. వీధి వ్యాపారాల పేరుతో గ్రామంలో తిరిగే కొత్తవారిపై నిఘా ఉంచాలి. రాత్రి వేళల్లో కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీస్ స్టేషన్కు లేదా 100 నంబర్కు ఫోన్చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

# మునుగోడులో పలు ఇండ్లలో చోరీ

**...అపహరణకు గురైన వెండి ,బంగారం,నగదు**



**మునుగోడు,జనవరి9,ప్రభాతవార్త:** మునుగోడు మండల పరిధిలోని మునుగోడు గ్రామం,వద్దెరగూడెం గ్రామాలలో తాళంవేసిన ఇండ్లలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారం,వెండి ఆభరణాలను దొంగిలించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు,వద్దెరగూడెం గ్రామాలలో తాళం వేసి ఉన్న నాలుగు ఇండ్లలో తాళాలు పగులగొట్టి ఇండ్లలో ఉన్న బంగారం,వెండి ఆభరణాలు,నగదుతోపాటు ద్విచక్రవాహనంను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు.ఇట్టి విషయంపై అందిన ఫిర్యాదు మేరకు మునుగోడు పోలీసులు కేసు నమోదు చేసి,నేరస్తులాన్ని క్లూస్ టీమ్,డాగ్స్వాడ్ ద్వారా పరిశీలించి ,ఆధారాలు సేకరించినట్లు తెలిపారు.ఈ కేసు విషయంపై నల్లగొండ డిఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా నేరస్తుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు.

# సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**ఎంపీ రఘువీర్**

**హాలియా ప్రభాతవార్త జనవరి 9** చేనేత సహకార సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియాలో చేనేత సహకార సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు తమ ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికుల కోసం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, హాలియా పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, గౌని రాజా రమేష్ యాదవ్, సాగర్ ప్రసాద్, చల్ల మట్టారెడ్డి బాబు దిన్ అన్వర్ నకిరేకంటి సైదులు జూపల్లి శ్రీనివాస్ కుందూరు రాజేందర్ రెడ్డి పాందు నాయక్ చేనేత సహకార సంఘం నాయకులు పున్నా కైలాస్ నేత చేనేత సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్య, నామని సుధాకర్ కొంగరి రవి, గడ్డం లింగయ్య ఐటి పాముల శంకర్ గడ్డం కృష్ణ హరిబాబు పలువురు చేనేత సహకార సంఘం నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : డిప్యూటీ కలెక్టర్ రాములు



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 9:** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్, హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి వి. రాములు అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో తాను కూడా ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించానని, ఈ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు కీర్తిశేషు ఎం రామాచార్యులు ఆశీస్సులతో తాను ఉన్నత విద్యను అభ్యసించినానని, విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప స్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చిట్టిపోలు యాదగిరి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు నాగిరెడ్డి, జలీల్ , షరీఫ్ ,యూన్సీ, మహమ్మద్, వెంకటయ్య, ఆదిరెడ్డి , ప్రసాద్, అక్కయ్య బాబు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వంటలు ఆరోగ్య దాయకం

**... నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి**



**హాలియా ప్రభాతవార్త జనవరి 9** ఆధునిక జీవన విధానంలో గ్రామీణ వంటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం ఆలియా పట్టణంలోని సాగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు ప్రీమియం పచ్చళ్ళు కంపెనీ ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళ కోసం తెలుగు వంటకాలను చేరవేసేందుకు రైతు ప్రీమియం పచ్చళ్ళ కంపెనీ ఏర్పాటు చేయడం హర్షనియమన్నారు. ఇది కంపెనీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లో తెలుగు వారందరికీ ఎక్స్ పోర్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇట్టి ప్రయత్నానికి ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు ప్రీమియం పచ్చళ్ళు కంపెనీ యజమాని నెర్మటి వెంకటరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సాగర్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి, గౌని రాజా రమేష్ యాదవ్, కుందూరురాజేందర్ రెడ్డి, పాందు నాయక్, చల్లా మట్టారెడ్డి, నకిరేకంటి సైదులు, పొదిల కృష్ణ, నామని సుధాకర్ మాజహర్ హుస్సేన్ బాబుద్దిన్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసి శిక్షణ తరగతులకు హాజరైన మంత్రి సీతక్క



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 9** నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ హౌస్ హోటల్ లో గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల శిక్షణ తరగతులలో గురువారం పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.పాల్గొన్నారు సందర్భంగా మాట్లాడారు యువత కు ట్రైబల్ లీడర్ లకు ఇ శిక్షణ తరగతులు ఉపయోగ పడతాయి గిరిజనుల కోసం ఆదివాసీల కోసం దళితుల కోసం బడుగు వర్గాల కోసం ఎన్నో సంక్షేమ చట్టాలను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కలగొని మల్లమ్మ మృతి బాధాకరం

**...ముద్రు పాండురంగారావు**

**చింతపల్లి,జనవరి9,ప్రభాతవార్త:** కలగొని మల్లమ్మ మృతి బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర పునరుద్దరణీయ ఇంధనవనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా మేనేజర్ ముద్రు పాండురంగారావు అన్నారు.చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన కలగొని మల్లమ్మ ఇటీవల మృతి చెందగా, గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా వెయ్యి రూపాయలు,25 కిలోల బియ్యంను అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఎవరు చనిపోయినా వారి కుటుంబానికి ఇదేవిధంగా ఆర్థిక సహాయం అందిస్తూ ఆయన గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో గునమోని శ్రీను, కాయితి శ్రీనివాస్రెడ్డి, బెక్కం శ్రీను,కలగొని కిరణ్,కలగొని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client **Shriram Finance Ltd. Pochampally** Branch, Is dealing with financing business in the course of business **Smt. Kaluri Bharghavi D/o Peddanagaiah** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., All that the piece and parcel of Open Plot No. 7 & 8 , in Survey No. 102/AA admeasuring 280 Sq.yards or 234.11 Sq. mtrs, Situated at Kesaram Village, Dasaigudem, Nalagonda District and Bounded as follows:-
NORTH: 200' National Haighway No: 65(Old N. H. 9)
SOUTH: 30' WIDE ROAD
EAST: PLOT NO: 6
WEST: PLOT NO: 9

Towards security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with transation.

**S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**ADVOCATES**
HNo. 2-19/A/10/A Balaji Enclave Extn, East Kalyanpur, Uppal Hyderabad-500039
**Cell: 9948104019**



**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client **Shriram Finance Ltd. Pochampally** Branch, Yadadri Bhuvanagiri Dist. is dealing with financing business in the course of business **Sri. Raghava Rao Chalamala Setty, S/o Ramachandra Rao Chalamala Setty & Smt. Ch. Vijayalakshmi, W/o Chalamala Setty Raghava Rao** approached our client for finance and accepted to deposit their title deeds in respect of their property i.e.,

**ITEM No.I** belongs to Sri. Raghava Rao Chalamala Setty, S/o Ramachandra Rao Chalamala Setty
All that the part and parcel of th Open Plot No. 137, in Survey No.47 admeasuring 146.66 Sq.yards or 122.607 Sq.mtrs, Situated at True Gold-I, Namila Village, Rajapet Mandal, Yadadri Bhuvanagiri District, (Vide Confirmed in T.L.P. No.30/2018/H, by the DTCP and Bounded as follows:- NORTH: Plot No.136, SOUTH: Plot No.138, EAST: Plot No.130, WEST: 33' Wide Road

**ITEM No.II** belongs to Smt. Ch. Vijayalakshmi, W/o Chalamala Setty Raghava Rao
All that the part and parcel of the Open Plot No.47, in Survey No.375/A, 378/A2, 380/A, 381/E/2 and 381/E/3, ademasuring 165 Sq.yards or 137.94 Sq.mtrs, Situated at Mega Township, Nandanam Village, Bhongir Mandal, Yadadri Bhuvanagiri District, under G.P. Nandanam and Bounded as follows:-
NORTH: Plot No.48, SOUTH: Plot No.46, EAST: 40' Wide Road, WEST: Plot No.52

towards security for the loan availed by them. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will procced with the transaction.

**S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**ADVOCATES**
HNo. 2-19-79/A/10/A Balaji Enclave Extn, East Kalyanpur, Uppal Hyderabad-500039 **Cell: 9948104019**

# సిపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

*నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త*

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణం లో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరించి సిపిఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్య నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ ఒకటే అని ఆయన మాట్లాడారు రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజల సమస్యల్లో కొట్లుమిట్టాడుతున్న ప్రజల పక్షాన నిరంతరంగా నిలబడి పోరు కెరటం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే అని ఆయన అన్నారు. అంతేకాదు కష్టజీవుల పార్టీ సిపిఎం తెలంగాణ నాలుగో రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 2528 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. కాబట్టి తెలంగాణ ఏర్పాటు శతాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదు అని ఆయన అన్నారు. అంతేకాదు కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది. కూలీలు అసంఘటితారంగా కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయని అంతేకాదు కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు వృత్తిదారుల సమస్యలు ఊబిలో కూరుకుపోయినారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అనేక వాగ్దానాలు నమ్మి ప్రజల్లో కాంగ్రెస్ను గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేద ప్రజలు తలదాచుకోవడానికి జానెడు జాగలేక అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సిపిఎం పార్టీని నేటికీ అనేక జిల్లాలో పోరాడుతున్నది సిపిఎం పార్టీని ఆయన అన్నారు. భూ పోరాటం నడిపింది ప్రభుత్వ



భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని తీసింది నిరాసితులకు అండగా నిలిచింది కేవలము సిపిఎం పార్టీని అని ఇది గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. సాగుదారు హక్కు పత్రాల సాధన పోరాటంలో అగ్రభాగా నిలిచింది ఆదివాసుల అటవీ హక్కులకై పోరాటం చేసింది. కార్మికుల హక్కుల రక్షణ కోసం దానికి ఇచ్చిన హామీలు అమలు కోసం. అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందించే ప్రజా ఆరోగ్య వ్యవస్థ బలోపేతం కోసం వ్యవసాయ కూలీల అసంఘటితరంగా కార్మికుల కనీస వేతన చట్టాలు అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాల సారథిగా సిపిఎం పార్టీ నిలిచిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, బొడ్డు వెంకటనారాయణ, శాఖా కార్యదర్శులు ముసుకు వీరస్వామి, బొడ్డు సత్యనారాయణ, కాసాని రాంబాబు, బొడ్డు లచ్చయ్య, కాసాని చిట్టెలు, కాసాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన వేనేపల్లి

**యువత కత్రం శ్రీకాంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి**

**కోదాడ, జనవరి 9, ప్రభాతవార్త:** క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల లు అన్నారు. గురువారం పట్టణంలోని కటకమ్మ గూడెం బైపాస్ రోడ్డులోనీ మైదానంలో కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కత్రం ప్రీమియర్ లీగ్ 3 పోటీలను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ట్రస్ట్ అధ్యక్షులు కత్రం శ్రీకాంత్ రెడ్డి ల తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో కోదాడ నియోజకవర్గంలో క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తు న్నందుకు గాను వారిని ప్రత్యేకంగా అభినందించారు. యువత విద్యతోపాటు క్రీడ రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. నేటి



యువత కత్రం శ్రీకాంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కత్రం కిరణ్ కుమార్ రెడ్డి, ముడియాల సత్యనారాయణ రెడ్డి, వేనేపల్లి నరేష్ రావు, ముడియాల బాబి,మాజీ సర్పంచ్ లు పారా సీతయ్య, ఎర్నేని బాబు, పైడిమర్రి సత్తిబాబు, నాయకులు ఉమా శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి,ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, డేగ శ్రీధర్, ముత్తవరపు రామారావు, ఈదుల కృష్ణయ్య, పట్టాభి రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంతరెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం సిపిఎం



**మునగాల జనవరి 9 ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన సిపిఐ (ఎం)సీనియర్ నాయకులు కామ్రేడ్ దివంగత ఉప్పుల కాంతారెడ్డి ఆశయాలు సాధిస్తామని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్,పార్టీ శాఖ కార్యదర్శి కిన్నెర వెంకన్న అన్నారు,గురువారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో కాంతారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ. మునగాల పరగాన ప్రాంతంలో అతివాద మితవాద ముఠా ధోరణలను ఎదిరించి అనేక నిర్బంధాలను తట్టుకుని సిపిఎం పార్టీని కంటికి రెప్పలా కాపాడిన నాయకులు కాంతారెడ్డి అని.బాల్యం నుండే పోరాట మార్గాన్ని ఎంచుకోని ఏడు దశాబ్దాల పాటు విరామం ఎరగని పోరాటయోధుడుగా ప్రజల మధ్య నిలిచారని తెలిపారు.సిపిఐ(ఎం) కోదాడ డివిజన్ కార్యదర్శిగా జిల్లా రైతు సంఘం నాయకుడిగా 1970 నుంచి 80 వరకు మునగాల గ్రామ పంచాయితీ సర్పంచ్ గా 10 సంవత్సరాలు, సింగిల్ విండో చైర్మన్ గా 45 సంవత్సరాలు, మునగాల లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గాహు జూర్ నగర్ ఎల్.ఎం.బి బ్యాంక్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వ హించారని గుర్తుచేశారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోపాలం, వెంకన్న, వెంకులు, డివైఎఫ్ఐ నాయకులు సైదులు,మండవ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

*నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త*

చదువుతోపాటు పండుగలు సంస్కృతి సాంప్రదా య లపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి బి ఉపేందర్ రావు పేర్కొన్నారు. గురువారం నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా బొమ్మల కొలువును ప్రారంభించి మాట్లాడారు. మానవ జీవనశైలిని ప్రతిభంబించేలా బొమ్మలను సేకరించి ఒక దగ్గర పేర్చి వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం శోచనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సినిమాలు, టీవీ లో చూశామని విద్యార్థులకు కళ్ళకు కట్టేలా బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ బుస్సా మహేష్ ఎండి అఫ్జల్, సీతర్ని గురుస్వామి పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, హర్ష ,సైదులు ,రాంబాబు, మల్లిక, రమ్య, లక్ష్మి, దీన, వైదేహి, రజియా ,నాగమణి, జ్యోతి, త్రివేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, సరస్వతి పూజ ఆకట్టుకున్నాయి.



## కోదాడ




# గ్రామాల మౌలిక వసతుల రూపకల్పనకు ప్రాధాన్యాత

**కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి**

**అనంతగిరి జనవరి 09 ప్రభాత వార్త:** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లో 5కోట్ల విలువతో నూతనంగా నిర్మించను న్న గ్రామపంచాయతీ భవనాలు,అంగన్వాడి భవనాలు,సిసి,బీటీ రోడ్లకు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తగిన ప్రాధాన్యతనిస్తామని, అందుకు తగిన విధంగా నిధులను వెచ్చిస్తామన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం పురోభివృద్ధిని సా ధిస్తుందని అన్నారు.ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని,ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్ర జాప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు.గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు,గునుకుల గోపాల్ రెడ్డి,చుండూరు వెంకటేశ్వర్లు,కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,డేగ కొండయ్య,ఈదుల కృష్ణయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనం పై అధికారుల స్పందన

*చిలుకూరు జనవరి 9 ప్రభాతవార్త*




మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పై గుడి సొమ్ము కమిటీ స్వాహా అని వార్త దినపత్రికలో ప్రచు రించిన కథనంపై గురువారం అధికారులు స్పందించారు జిల్లా దేవాదాయ శాఖ ఈవో మృత్యుంజయ శాస్త్రి గురువారం ఆలయానికి చేరుకొని విచారించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడి సొమ్ము దుర్వి నియోగం అయితే చర్యలు తప్ప ఉన్నారు దీంతో కమిటీ సభ్యులు గుడికి వచ్చిన ఆదాయం వృదాకానీయమని ఆ సొమ్మును గోశాలకు అన్న ప్రసాదా వితరణకు స్థలాన్ని కొనుగోలు చేయుటకు వినియోగిస్తామన్నారు అందుకు గ్రామ పెద్దల అకౌంట్లో డబ్బును నిల్వ ఉంచినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ కోదారు వెంకటేశ్వర్లు దొడ్డ వెంకటయ్య సెంబిరెడ్డి చంద్రయ్య భద్రయ్య కోదారు కోటయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలన


**ఎస్ఐ**

**మునగాల జనవరి 9 ప్రభాతవార్త** మండల పరిధిలోని భరఖత్ గూడెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఎస్సై ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భక్తులకు ఉత్తర ద్వారం



తో ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర ఆలయానికి ముక్కోటి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాని గురి కాకుండా ఆలయ కమిటీ బాధ్యతలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీకి అనుకూలంగా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వాహనాల రద్దీ భక్తుల ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టనున్నట్లు చెప్పారు. పూజా కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులు కమిటీ సభ్యులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీను ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేడే వైకుంఠ ఏకాదశి





### ముస్తాబైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం ఉత్తర ద్వారదర్శన ఏర్పాట్లు పూర్తి

**చండూరు,జనవరి9,ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి లేదా వైకుంఠ ఏకాదశి జనవరి 10న వస్తోంది. అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో ఎన్నో పర్వదినాలు అందులో ఒకటి ముక్కోటి ఏకాదశి. ముక్కోటి ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ముక్కోటి ఏకాదశిని పురస్క రించుకుని చండూరు మున్సి పాలిటీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ముస్తాబైయ్యింది. ఉత్తరద్వార దర్శనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆ రోజు ముఖ్యంగా వైష్ణ వాలయాలన్ని భక్తులతో కిటకిటలాడుతుంటాయి. ఉత్తరద్వార మార్గంలో స్వామివారిని దర్శించు కోవాలని ఆరోజు భక్తులు ఎంతో ఆరాట పడు తుంటారు. ఏడాదిలో 24 ఏకాదశిలు వస్తాయి.ప్రతి ఏకాదశీ పవిత్రమైనదే. అందులో మరీ విశేషంగా పరిగణించే ఏకాదశులు నాలుగు.ఆ విశేష ఏకాదశులలో ఒకటిగా పరిగణించదే ఈ వైకుంఠ ఏకాదశి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే ముక్కోటి ఏకాదశి అంటారు.

కృతయుగంలో ముర అనే రాక్షసుడు దేవతలను,సాధువులను క్రూరంగా హించేవాడు. ముర అక్రమాలను భరించలేక దేవతలు నారాయణడి వద్ద మొరపెట్టుకున్నారు. భగవంతుడు మురాసురుడి మీదికి దండెత్తి అతడిని వధించాడు.ముర వెళ్లి సాగరగర్భంలో దాక్కుంటే అతన్ని రప్పించేందుకు ఉపాయాన్ని పన్ని గోవిందుడు గుహలోకి వెళ్లి నిద్రపోతున్నట్లు నటిస్తూ పడుకున్నాడు.అదే అదనుసుకున్న మురాసురుడు గుహలోకి వచ్చి విష్ణువును వధించేందుకు కత్తి ఎత్తగానే ఆ సమయంలో శ్రీ మహావిష్ణువు నుంచి ఒక శక్తి ఉద్భవించి మురాసురున్ని సంహరించింది.ఈ విదంగా దేవతలను రక్షించిన ఆ శక్తికే ఏకాదశి అని నామకరణం చేశారు. వైష్ణవ ఆళ్వారులలో ప్రసిద్ధిచెందిన శ్రీనమ్మాళ్వారు కూడా ముక్కోటి ఏకాదశినాడే పరమపదించిండం ఒక విశేషంగా చెప్పుకుంటారు. వైష్ణవ ఆళ్వారుల్లో శ్రీనమ్మాళ్వారులు ఈ రోజున పరమపదించడం వల్ల శ్రీ వైష్ణువులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఏకాదశి వ్రతమాచరిస్తారు. ప్రసిద్ధ దేవాలయాలతో సహా శ్రీ తిరుమల వెంకటేశ్వరుని ఆలయంలోనూ ప్రాత:కాలం నుంచి ప్రత్యేక ఉత్తర ద్వారదర్శనం కలుగుతుంది. దీనికి వైకుంఠధ్వారమని ప్రతీతి. సూర్యుడు ఉత్తరాయణ పుణ్యకాల ప్రవేశానికి ఉత్తరదనఆవరం శుభ సంకేతం. దక్షిణాయనంలో మరణించిన పుణ్యాత్ములందరూ వైకుంఠ ద్వారం తెరిచి నప్పుడు దానిగుండా స్వర్గంలోనికి ప్రవేశిస్తారని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశినాడు తెల్లవారుజామునుంచే ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వార భగవత్ దర్శనార్థం వేచి ఉంటారు.ఈ రోజున వైకుంఠం వాకిళ్లు తెరుచుకునే పర్వదినం.ముక్కోటి ఏకాదశినాడు సాక్షాత్తు ఆ శ్రీ మహావిష్ణువు గరుడ వాహనారూడుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. దేవతలు రాక్షసులు జరిపిన క్షీరసాగర మథనంలో ముక్కోటి ఏకాదశినాడే హాలాహలం,అమృతం రెండూ పుట్టాయి.కాలకూట విషాన్ని పర మేశ్వరుడు తన గరళాన బంధించింది ఆ రోజే. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు భగవద్గీతను ఉపదేశించిందికూడా ముక్కోటి ఏకాదశినాడే అనేది విశ్వాసం.తిరుమల శ్రీహరి పుష్కరిణిలో ఏడాదికి నాలుగుమార్లు మాత్రమే చక్రస్నానం జరుగుతుంది.చక్రస్నానాలు జరిగే నాలుగుసార్లూ ముల్లోకాల్లో ఉన్న పుణ్యతీర్థాలు స్వామి పుష్కరిణిలో సూక్ష్మ రూపంలో ప్రవేశిస్తాయని విశ్వాసం.అనంత పద్మనాభ వ్రతం రోజున,బ్రహ్మోత్స వాలలో చివరి రోజున వైకుంఠ ఏకాదశి మరునాటికి ద్వాదశితిథి ఉన్నరోజు, రథసప్తమి రోజు,స్వామివారికి చక్ర స్నానాలు జరుగుతాయి.అందేకే ఆరోజున ప్రత్యేకించి వైష్ణవాలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు.

## మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

...కలెక్టర్ కస్తూరిబా పాఠశాలలో ఉపాధ్యాయురాలు అయినవేళ..
...ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డుల పరిశీలన,
అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్
.....విద్యార్థులకు మెనూ అందిస్తూ వార్డెన్ అందుబాటులో ఉండాలి





**మర్రిగూడ,జనవరి9,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలోని వివిద ప్రభుత్వ కార్యాలయాలు,సంక్షేమ హాస్టల్స్ ను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా పాఠశాల,ఎస్టీ హాస్టల్‌ను సందర్శించి అక్కడి మౌలిక వసతులు,సదుపాయాలపై ఆరా తీశారు.ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.6నెలల్లో గర్భిణీల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బాల్య వివాహాలు జరుగ కుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినిలకు విద్యాబోధన చేశారు.అక్కడి విద్యార్థులకు ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు.విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై విద్యార్థులు,సిబ్బందితో చర్చించారు. అనంతరం ఎస్టీ హాస్టల్‌ను సందర్శించారు.విద్యార్థులతో మాటామంతి కలిపి వసతులు,విద్యాబోధన,భోజనం గురించి తెలుసుకున్నారు.వార్డెన్,సిబ్బందిపై విద్యార్థు లతో ఆరా తీశారు. హాస్టల్‌లో వార్డెన్,సిబ్బంది సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండాలని స్థానిక ఉన్నతాధికారులను అదే శించారు. అనంతరం మండలంలోని బాల్య వివాహాలు,గర్భిణీల మరణాలపై తక్షణ చర్యలు తీసుకొని,ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాస్,చండూరు ఆర్డీవో శ్రీదేవికి ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఎలాంటి అవకతవకలకు పాల్పిడినా చట్టపరంగా శిక్షార్హులని హెచ్చరించారు. ఆమె వెంట మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులు, చండూరు ఆర్డీవో శ్రీదేవి,ఎంపిడివో జిసి మున్నయ్య,డాక్టర్లు శంకర్‌నాయక్, కోట్య నాయక్,సుమన్,సంబందిత అధికారులు, పాల్గొన్నారు.

## ఆశాలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

...జెర్రిపోతుల ధనుంజయ గౌడ్

**చండూరు రూరల్,జనవరి9,ప్రభాతవార్త:** ఆశాలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని సిఐటిఇయు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు.గురువారం తెలంగాణ ఆశావర్కర్స్ యూనియనన (సిఐటియు) ఆధ్వర్యంలో చండూరు మండల వైద్యాధికారి డాక్టర్ రాజుకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లెప్రసీ,పల్స్ పోలియో సర్వేలు నిర్వహిస్తున్న వివిద ఎగ్జామ్స్ సెంటర్ల్ దగ్గర డ్యూటీలకు డబ్బులు ఇస్తామని పని చేయించుకొని ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు.అన్నిరకాల పెండింగ్ డబ్బులు ప్రభుత్వం చెల్లించేవరకు కొత్తగా ఎలాంటి సర్వేలు చెయ్యవద్దని యూనియన్ నిర్ణయించిందని,దాని ప్రకారం అనేక మండలాల్లో సర్వేలు చేయకుండా ఆపామని ఆయన అన్నారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశాలను భయభ్రాంతులకు గురి చేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదని అన్నారు.అధికారులు ప్రభుత్వానికి పెండింగ్ డబ్బులన్నీ చెల్లించాలని కోరకుండా ఆశాలను బెదిరింపులకు పాల్పడవద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కట్ట పద్మ, జ్యోతి, వరలక్ష్మి, లక్ష్మి, సుజాత, రాజేశ్వరి, జయమ్మ, సంతోష, దుర్గ, అనురాధ, లలిత, వెంకటమ్మ, వేదావతి, నాగమణి, భాగ్యలక్ష్మి, విజయ, మాధవి, మరియమ్మ, రేణుక, జయలక్ష్మి, సుజాత, సరిత, సఫియాబేగం, రాణి,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.




## ఖబరస్తాన్‌కు దారి ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి


*మర్రిగూడ,జనవరి9,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండల కేంద్రంలో ముస్లింలకు సంబందించిన ఖబర స్తాన్‌కు దారిని ఇప్పించాలని మండల కేంద్రంలోని ముస్లింలు గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం సమర్పించారు. సర్వేనెంబర్ 166లో తమకు సంబందించిన ఖబరస్తాన్ ఉండగా,అక్కడికి వెళ్లకుండా 167 సర్వేనెంబర్‌కు సంబందించినటువంటి కొంతమంది వ్యక్తులు అడ్డగించి ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు.తక్షణం విచారణ జరిపించి దారిని ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖదీర్,లతీఫ్,జబ్బార్,యాకూబ్,మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*మర్రిగూడ,జనవరి9,ప్రభాతవార్త:*



మండలంలో వివిద గ్రామాలలో పలువురికి మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను అధికారులు ,కాంగ్రెస్ నాయకులు గురువారం లబి ్దదారులకు అందజేశారు.మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి,మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాస్, డిప్యూటి తహసీల్దార్ తారక రామన్ ఆధ్వర్యంలో 19 గ్రామాల లబ్దిదారులకు 96మందికి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాసులు, నాంపల్లి బ్లాక్ రంగా అధ్యక్షులు వెన్నమనేని రవీందర్, వెంకటం పేట బాలయ్య,మేదరి యాదయ్య,సిల్వర్ యాదయ్య, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.యాదయ్య,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తాం

...సోనగంటి వేణుగోపాల్

**చింతపల్లి,జనవరి9,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పటిష్టతకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని టిపియూఎస్ మండల అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2025డైరీ,క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కులకొరకై పోరాడుతూనే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పటిష్టతకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్‌కుమార్,టిపియుఎస్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ నేలంటి వెంకటేశ్వర్లు, దేవరకొండ డివిజన్ నాయకులు వినోద్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త :*



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూర్ గ్రామాల్లో గురువారం ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పాలెం కృష్ణయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం వేర్వేరుగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సమావేశాలలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. స్థానిక పోరులో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నర్రా మోహన్ రెడ్డి, కాటం వెంకటేశం, నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు అద్దెల లింగారెడ్డి, అంతటి వెంకటేశం, అంతటి నర్సింహా గౌడ్, చెరుకు సైదులు, లింగస్వామి, బండ కిష్టయ్య, బండ అంజయ్య, దుబ్బ కుమారస్వామి, పంతంగి రంగారావు, వరకాంతం అంజిరెడ్డి, బొమ్మిడి సంజీవరెడ్డి, బండ లింగ స్వామి, దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహా, కామాటి లింగయ్య, చెరుకు స్వామి, అన్నెబోయిన రమేష్, బొడిగె బాలరాజు, రాచకొండ శ్రీనివాస్, చెరుకు రామలింగం, కాసర్ల నర్సింహా, యూత్ కాంగ్రెస్ నాయకులు దొంతర బోయిన శ్రీకాంత్, నమ్ముల కిరణ్, జిల్లా వెంకటేశం, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ స్ఫూర్తిగా నూతన ఉత్తేజంతో ఎంజియు ముందడుగు

*నార్కట్‌పల్లి, జనవరి 9 ప్రభాతవార్త*



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం సమగ్ర అభివృద్ధికై ప్రణాళికలను సిద్ధ పరిచినట్లు ఎంజియు ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. విసిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటిసారి నిర్వహించిన మీడియా సమావేశం లో ఎంజియు అభివృద్ధికి చేస్తున్న ప్రణాళికలు, రెండున్నర నెలలుగా ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఇప్పటివరకు జరిగిన జరుగుతున్న అభివృద్ధిని అధ్యయనం చేసి నూతన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. మెరుగైన పనితీరు కోసం ఎంజియు పని వేళలు, హాజరు శాతంలో తప్పనిసరి, డిటెన్షన్ విధానాన్ని సైతం ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖలలో నూతన కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా యువతను దృష్టిలో ఉంచుకుని నైపుణ్య అభివృద్ధి కొరకు స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ కొరకు 30 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని అన్నారు. అకాడమిక్స్‌తో పాటు ఆటలు, ఎన్ఎస్ఎస్, మొక్కల సంరక్షణ, డిజిటలైజ్డ్ లైబ్రెరి వంటి అన్ని సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఎంజియు అభివృద్ధికి మొత్తం 260 కోట్ల రూపాయలతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినామని, జిల్లా మంత్రి కోమటిరెడ్డి సహకారంతో ఆ నిధులు కేటాయింపజేసుకుని సద్వినియోగపరుచుకుంటామని వివరించారు. వసతిగృహాల మెస్ నిర్వహణ పూర్తిగా విద్యార్థుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని అన్నారు. విశ్వవిద్యాలయంలో కొందరు విద్యార్థుల విపరీత చర్యల ద్వారా దురదృష్టకర సంఘ టనలు జరుగుతున్న దృష్ట్యా ఫేస్ రికగ్నిషన్ హాజరునును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. మీడియాలో వచ్చిన వార్తల్లో నిజం లేదని, సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## కళ్యాణలక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**నార్కట్‌పల్లి, జనవరి 9 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ఆడపిల్లల తల్లిదండ్రుల సహాయం కొరకు అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంలో నార్కట్‌పల్లి మండలానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు నేడు ఎంపిడిఓ కార్యాలయంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లబ్ధిదారులు,అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష డబ్బులు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*నార్కట్‌పల్లి, జనవరి 9 ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించనున్న "లక్ష డబ్బులు వేయి గొంతులు" కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామాలనుండి జనసమీకరణ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ ముఖ్య నాయకులు ఒక ప్రకటనలో కోరారు. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో జనసమీకరణ కొరకు ఇన్చార్జిలను నియమించారు. అన్ని గ్రామాల నుండి భారీగా మాదిగలందరూ కార్యక్రమంలో పాల్గొని హైదరాబాదు దద్దరిల్లేలా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడి నర్సింహ్మా, బోడ యల్లయ్య, చింత శివ శంకర్, చింతల లక్ష్మణ్, లింగాల యాదయ్య, చింత విజయ్, చింత సునీల్, తోటకూర అశోక్, లింగా రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

**డిండి, జనవరి 9, ప్రభాతవార్త** డిండి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం డిండి మండల కేంద్రంలో జరిగిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డిండి మండల కేంద్రంలోని అంగడి బజార్లో సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ పంపిణీ చేశారు. అదేవిధంగా డిండి మండల కేంద్రంలో స్త్రీ నిధి, మత్స్య శాఖల ద్వారా సబ్సిడీతో ఏర్పాటుచేసిన సంచార చాపల విక్రయ వాహనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, తూమ్ నాగార్జున రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, డి.ఆర్.డి.ఓ శేఖర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి చరిత, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపిడిఓ ఎస్సీ వెంకన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి, వెన్నెల, రజినీకాంత్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూమ్ నాగార్జున రెడ్డి, రేఖ్య నాయక్, ఏమిరెడ్డి వెంకట్ రెడ్డి, తూమ్ బుచ్చి రెడ్డి, బొల్లె శైలేష్,, శశిదర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ లక్ష్మి, పేర్వాల జంగారెడ్డి, గుర్రం రాములు, బాధమోని శ్రీనివాస్ గౌడ్, పొలం లక్ష్మణ్, పోల వెంకటేష్, హన్మంత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, జంగా గిరీష్, మహ్మద్ అలీ, గోపాల్, వెంకటయ్య, దామోదర్ రెడ్డి, బొడ్డుపల్లి లక్ష్మయ్య, గోపాల్ రావు, భగవంత రావు, యాదగిరి రావు, ఆనంద్ రెడ్డి,మైనార్టీ నాయకులు రహీమ్, ఉమర్, ఖాదర్, కయ్యూమ్, షబ్బీర్, కొంపల్లి వేణుగోపాల్ పాల్గొన్నారు.






## చిట్టి పాక కృష్ణకు ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 9*



నకిరేకల్ మండలం ఓగోడు గ్రామానికి చెంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్త. చిట్టిపాక కృష్ణ. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోవడంతో వారి స్వగృహంలో పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ వైస్ చైర్మన్ దూలం సోములుగ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు రంగు వీరయ్య వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి బుర్రి వెంకటయ్య చిట్టిపాక విజేందర్ వెంకటయ్య పరశురాములు కమలాకర్ ప్రకాష్ పాల్గొన్నారు

## ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపనకు దయాకర్ రెడ్డి రూ. 1.50 లక్షల విరాళం

*చిట్యాల రూరల్, జనవరి 09, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపనకు ఆగ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి రూ. 1.50 లక్షలు విరాళంగా గురువారం ప్రకటించి స్వామివారి పట్ల తనకున్న భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ఇటీవల వర్షం, ఈదురుగాలులకు ధ్వజస్తంభం కూలిపోయింది. దీంతో ఆలయ చైర్మన్, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈవిషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా దయాకర్ రెడ్డి వెంటనే స్పందించి విరాళం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయనకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యవంతమైన శరీశానికి వ్యాయామం తొలిమెట్టు

*నార్కట్‌పల్లి, జనవరి 9 ప్రభాతవార్త*

దేహదారుఢ్యంతో పాటు ఆరోగ్యవంతమైన శరీరానికి వ్యాయామం తొలిమెట్టు అని అన్నారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం. గురువారం మండలం కేంద్రంలోని అమ్మనబోలు రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాదేవన్ జిమ్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నల్లగొండ వంటి పట్టణాలతో సమానంగా ప్రజలకు అన్ని రకాలుగా సేవలు లభ్యమవడం గ్రామ అభివృద్ధికి నిదర్శనం అని త్వరలో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆయన అన్నారు. అనంతరం జిమ్‌లోని పరికరాలతో వ్యాయామం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు పుల్లెంల అచ్చాలు, పాశం శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల స్రవంతి వెంకన్న, జిమ్ నిర్వాహకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.






## ధరణిలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలి

...జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**చండూరు,జనవరి9,ప్రభాతవార్త:** ధరణిలో ఎటువంటి సమస్యలు తహసీల్దార్‌లు చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.గురువారం కలెక్టర్ చండూరు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి ఫైళ్లను,ధరణి పోర్టల్‌ను తనిఖి చేసి పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులు, ఇప్పటివరకు ధరణిద్వారా పరిష్కరించిన సమస్యలు, తదితర వివరాలను పరిశీలించారు.ధరణి ద్వారా వచ్చే ధరఖాస్తులను అన్నింటిని పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్క రించాలని చెప్పారు.ముఖ్యంగా ధరణి మాడ్యూల్స్ అన్నింటిపై తహసీల్దార్‌లు పూర్తి అవగాహనతో సమస్యలు పరిష్కరించాలని ,క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా తనిఖీ చేసి వాటిని ఆ తరువాతే పరిష్కారం చేయాలని అన్నారు. భూసమ్యల పరిష్కారంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యమైన సమస్యలపై ఆర్డీవో సైతం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని చండూరు ఆర్డీవో శ్రీదేవిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెకట్ర్ భూ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట అధికారులు,తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

ఎంఈఓ అంబటి అంజయ్య



**కట్టంగూర్, జనవరి 9, ప్రభాతవార్త** మండలంలోని చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టు శిక్షణ శిబిరాన్ని మండల విద్యా అధికారి అంబటి అంజయ్య, నకిరేకల్ ఏవీఎం కళాశాల ప్రిన్సిపల్ కందాల స్వప్న శ్రీకాంత్ రెడ్డిలు సందర్శించి, జట్టులోని క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారుల కు పండ్లు, గుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు కూడా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు. ఈ నెల 18 నుండి 20 వరకు కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులకు సూచించారు. హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరానికి కందాల స్వప్న శ్రీకాంత్ రెడ్డి రూ. నాలుగు వేల ఆర్థిక సహ కారాన్ని అందించారు ఈ సందర్భంగా క్రీడాకారులు వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, పిఆర్టియు క్నట్టగూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సట్టు గోపి, ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి , శ్రీనివాస్, కోటిలింగం, నగేషం, లింగయ్య, సంపత్ కుమార్ ఉప్పల మంగ, ఏవీఎం వ్యాయామ ఉపాధ్యాయులు నిమ్మల శంకర్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ముక్కోటి ఉత్తర ద్వార దర్శనం

ఏకాదశి మహాయాగం

13న గోదా కళ్యాణం



**కట్టంగూర్, జనవరి 9 ప్రభాతవార్త** కట్టంగూరు మండలకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 10వ తేదీ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనం అనంతరం లక్ష్మీనారాయణకి అభిషేకాలు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉదయం ఏడు గంటలకు వార్షిక లక్ష్మీ నారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ముక్కోటి పర్వదినాన ఏకాదశి హోమం మహాపుణ్య ప్రాప్తిని కలిగిస్తుందని చెప్పారు. అదేవిధంగా ఈనెల 13వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీ గోదా రంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పూజా కార్యక్రమాలకు, కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీమన్నారాయణ ని కృపకు పాత్రులు కావాలన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**కొండమల్లేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :** టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా శాఖ చేపట్టిన సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహిళా ఉపాధ్యాయు నీలందరికి గురు వారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఆర్.నాగేశ్వరరావు, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి పాల్గొని మాట్లా డుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం కృషి చేశారని అట్టడుగు వర్గాలు మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన భారతదేశంలో ఆనాటి సమాజపు కటు బాట్లను బ్రాహ్మణవాద సంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి దేశంలో బహుజనులకు సావిత్రి బాయి పూలే మెట్టమెదటి పాఠశాల ప్రారంభించారని సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తప్పని ధీశాలి ఆమె అని కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారన్నారు.1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మెదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చేపూరి సంజీవ కుమార్, ప్రధాన కార్యదర్శి జి చిన్న ముత్యాలు, మండల ఇన్చార్జ్ ఎస్ భాను ప్రకాష్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, గోవర్ధన్ రావు, శ్రీదేవి, శోభారాణి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ది ఫౌండేషన్ ఆర్థిక సహాయం

కట్టంగూర్,జనవరి 9, ప్రభాతవార్త

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన గుండగోని పద్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహానికి పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్ పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో నకిరేకల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు, మేకల రమేష్, రాచకొండ యాదయ్య, పోగుల అంజయ్య,పోగుల నర్సింహా, శ్రీపాద రామకృష్ణ, కళ్లెం నాగేష్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, ఐతగోని సైదులు, అంతటి నాగేష్, బిఆర్ఎస్ యూత్ నాయకులు యర్కల మల్లేష్ గౌడ్, పోగుల సాయికుమార్ పాల్గొన్నారు.



### యస్.ఐ.ప్రసాద్ గౌడ్ రూ.30వేల ఆర్థిక సాయం..

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన గుండగోని పద్మ అనారోగ్యంతో మృతి చెందడం త్రిపురారం (ఎస్ఐ) యర్కల ప్రసాద్ గౌడ్ రూ.30వేల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల రామచంద్ర గౌడ్, వెల్మకండి ప్రభాకర్ గౌడ్, ఎరుకల విజయ్ గౌడ్ పాల్గొన్నారు.

## పోలీస్ సేవలు పైన జిల్లా ప్రజల అభిప్రాయాన్ని క్యూ ఆర్ కోడ్ ద్వారా సద్వినియోగం చేసుకోండి

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** జనవరి 9జిల్లాలో పోలీసులు అందిస్తున్న సేవల పైన ప్రజల అభిప్రాయం తెలుపుట జిల్లా పోలీస్ కార్యాలయంలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యు ఆర్ కోడ్ కలిగిన పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల సేవలు వారి పనితీరు అనగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసు కొనుటకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయుట ఈ చాలన్( ట్రాఫిక్ ఉల్లంఘన) పాస్ పోర్ట్ ధ్రువీకరణ మరియు ఇతర అంశాల పైన మీ యొక్క అభిప్రాయాన్ని ఇకనుంచి క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలియపరచవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో ఈ యొక్క క్యూ ఆర్ కోడ్ తో కలిగిన పోస్టర్ అందుబాటులో ఉంటాయని ఎవరికైనా పోలీసులు అందిస్తున్న సేవలు పైన అభిప్రాయాలు తెలియజేయా లి అంటే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాన్ని తెలియజేయండి అని అన్నారు మీ యొక్క అభిప్రాయాన్ని తెలియజేయుటకు ముందుగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి Https://qr.me-com/azmtxhdm. లింక్ ఓపెన్ చేసి అందులో తెలవబడిన మీ అభిప్రాయాలు తెలపాలని కోరారు

## సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా...

ఈ జాగ్రత్తలు చేయండి

మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

గుడిపల్లి ఎస్ఐ డి.నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి, జనవరి ౦9, ప్రభాత వార్త:** సంక్రాంతి పండుగ వేళ విద్యార్థు లకు స్కూలు యాజమాన్యాలు సెలవులు ఇవ్వనున్నాయి, గ్రామాలలో కొందరు ఇంటిల్లిపాదీ సొంత ఊర్లకు వెళ్లాలని ఏర్పాట్లు చేసుకుంటారు, ఈ క్రమంలో ప్రజలు ఇళ్లల్లో ఉండరని తెలుసుకొని ఇదే అదునుగా చేసుకొని దొంగలు నగదు విలువైన వస్తువులకు పన్నాగాలు రచిస్తారని ముందస్తుగా గుడిపల్లి పోలీసులు గురువారం నాడు ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు, ఈ సందర్భంగా గుడిపల్లి ఎస్ఐ డి నరసింహులు మాట్లాడుతూ..... ఇంటి ముందు తలుపులకు ప్రధాన ద్వారాలకు సెంటర్ లాక్ సిస్టం తో పాటు సెక్యూరిటీ అల్లారం మోషన్ ఏర్పాటు చేసుకోవాలి మీ ఇంటిని గమనించాలని నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి సూచనలు చేయాలి ఇంటిలో హాస్టల్లో విలువైన వస్తువులు అనగా డబ్బులు బంగారం వెండి ఆభరణాలను లాకర్ లో భద్రపరుచుకోవాలి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న వారు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి, వాహనాలను ఇంటి లేదా హాస్టల్ పార్కింగ్ లోనే నిల్పవలెను, చక్రాలకు చైన్ సెంట్రల్ లాక్ సిస్టం అమర్చుకోవాలి ఇంటి ప్రధాన ద్వారానికి వేసిన తాళాలు కనపడకుండా కర్టెన్స్ వేయాలి, ఇంటిలోనే ఏదైనా గదిలో లైటు వేచి ఉంచండి, మీరు ఊరికి వెళ్లే విషయాన్ని అపరిచితులతో పంచుకోవద్దు, దిన పత్రికలు, పాల ప్యాకెట్లు ఇంటిముందు చేయవద్దని విక్రయదారులకు ముందుగా సూచించాలి, అనుమానితులు ఎవరైనా మీ గ్రామంలో తిరుగుతున్న ఏదైనా అత్యవసర సమయంలో గుడిపల్లి పోలీస్ స్టేషన్ కు లేదా 100కు కాల్ చేయగలరు గ్రామాల్లో నుంచి ఊర్లోకి వెళ్లే వాళ్ళు పై సూచనలు పాటించి పోలీసులకు సహకరించగలరని గుడిపల్లి ఎస్ఐ డి నరసింహులు కోరారు,

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం తగదు

*మద్దిరాల/ జనవరి 9: ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. గురువారం నాడు మండలంలోని పోలుమళ్ళ గ్రామంలో జరిగిన సీపీఎం పార్టీ శాఖ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు మినహా మరే పథకం కూడా సక్రమంగా అమలు జరగడం లేదన్నారు. ఉచిత బస్ పథకంలో బస్సుల సంఖ్య పెంచాలన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీకి సక్రమంగా జరగక చాలామంది రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఎకరానికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి 12 వేలకే కుదించడం సరికాదన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం నేటికీ విధివిధానాలు ప్రకటించలేదన్నారు. ఈ పథకానికి జాబ్ కార్డులో వందరోజుల పని దినాలు కలిగి ఉండాలని నిబంధన పెట్టడం సరికాదన్నారు. షరతులు విధించకుండా భూమి లేని నిరుపేదలందరికీ కచ్చితంగా 12 వేల రూపాయల అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ



ఇండ్ల పై జరుగుతున్న సర్వే పారదర్శకంగా జరపాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు, నాయకులు ఆకుల రమేష్, పాతూరి మల్లారెడ్డి, చిదిరాల నారాయణ, చిలువేరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లిలోఘనంగా ప్రారంభమైన ముక్కోటి ఏకాదశి వేడుకలు


*మఠంపల్లి జనవరి 09 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి సాయంత్రం ఐదు గంటలకు మంగళ వాయిద్యం వేదమంత్ర పఠనంతో అర్చకులు ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు ఏడు గంటలకు శ్రీముడుంబై శ్రీనివాస్ ఆచార్యులు మనోహర్ గార్లచే శాస్త్రీయ సంగీత కచేరి తాడేపల్లిగూడెం కు చెందిన టీవీ కళాకారిణి కె శారద వారిచే సీతా కళ్యాణం హరికథ కార్యక్రమం రామతీర్థం సేవాశ్రమం పిడుగురాళ్ల వారిచే శ్రీ లక్ష్మీనరసింహ నామ సంకీర్తనము తో పాటు ఆలయ ప్రాంగణంలో భక్తి విభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు ఆలయ పాలకవర్గం వారు శుక్రవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్న సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి గురువారం సాయంత్రానికి ఆలయానికి భక్తులు భారీగా చేరుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలకవర్గం వారు ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్ లో ఏర్పాటు మంచినీటి సౌకర్యం అల్పాహారం ఏర్పాటు చేశారు హుజూర్నగర్ సిఐజి చరమందరాజు మఠంపల్లి ఎస్సై బాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన స్వర్ణగిరి







*భువనగిరి రూరల్ జనవరి 8 ప్రభాతవార్త*

:పట్టణ కేంద్రంలోని స్వర్ణగిరి శ్రీ వేం కటేశ్వర స్వామి దే వాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నేటి నుండి ఈనెల 19వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

గురువారం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వాహకులు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేటి నుండి ఈనెల 19 వరకు అత్యంత వైభవంగా ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు స్వామివారిని దర్శనం చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పది రోజులపాటు జరిగే ఉత్సవాలలో ఉదయం, సాయంకాలం స్వామివారిని, అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉత్తర ద్వార దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది భక్తులు వస్తారని ముందస్తుగా ప్రత్యేకమైన విభాగాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసుల సహకారంతో ఎలాంటి ఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు వివిధ ప్రవేట్ ఆసుపత్రుల సహకారంతో ప్రత్యేక అంబులెన్స్, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని మానేపల్లి మురళీకృష్ణ తెలిపారు.. అధిక సంఖ్యలోవచ్చే భక్తులకు వసతి సౌకర్యంతో పాటు పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆన్లైన్ టికెట్లు బుక్ చేసుకుని స్వామివారిని దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేశామని దీనికిగాను భక్తులు సమయపాలన పాటించి ఆలయ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పోలీసుల వేధింపులతో యువతి ఆత్మహత్య

### బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగిన బంధువులు

*రామన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త*

దొంగతనం చేశావంటూ అభం శుభం తెలియని యువతి పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడంతో మనస్థాపానికి గురైన సదరు యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. మృతురాలి భర్త రాపోలు నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మృతురాలైన రమ్య ఆమె భర్త నరేష్ దంపతులు ఈ నెల ఐదున హైదరాబాదులోని హయత్ నగర్ లో రామానుజ కాలనీకి చెందిన మేలుడి మానస సునీల్ ల కుమారుడి పుట్టినరోజు ఫంక్షన్కు పిలవడంతో అక్కడికి ఈ ఇరువురు భార్యాభర్తలు వెళ్లారు అక్కడికి వెళ్లిన అనంతరం ఫంక్షన్ పూర్తయిన తర్వాత సమయం రాత్రి వడంతో మానస సునీల్ అభిప్రాయం మేరకు వీరితోపాటు మరికొందరు బంధుమిత్రులు అక్కడే బస చేయాల్సి వచ్చింది. ఇదే ఫంక్షన్కు జంగిలి మురళి వారి కుటుంబ సభ్యులు రాగా మరుసటి రోజు అయినా



ఆరవ తేదీన వారు తెచ్చుకున్న బ్యాగులో బంగారం పోయిందని రమ్య పై హయత్ నగర్ లోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. దీంతో అక్కడి ఎస్ఐ రమ్యపట్ల తీవ్రమైన దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రమ్య సిరిపురం గ్రామానికి వచ్చిన అనంతరం గురువారం వేకువ జామున నైట్ ఆఫ్ అనే రసాయనాన్ని సేవించి ఆత్మహత్య చేసుకుంది. తన భార్య మరణానికి కారణమైన మురళి దంపతులపై అలాగే చేయని నేరాన్ని ధ్రువీకరించకుండానే రమ్య పై తీవ్రమైన వేధింపులకు గురి చేసిన హయత్ నగర్ ఎస్సై పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నరేష్ వారి బంధువులతో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై గురువారం బైఠాయించి ధర్నాకు దిగారు. స్థానిక సీఐ వెంకటేశ్వర్లు వారికి సర్ది చెబుతూ ఉన్నతాధికారులకు తెలియజేసి బాధ్యులపై చర్యలు చేపట్టేలా చేస్తామని వారు చేస్తున్న ధర్నాను విరమింపజేశారు

## ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారాని కృషి చేయాలి

### :యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

*ప్రభాతవార్త జనవరి 9 బొమ్మలరామారం:*



ధరణిలో పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అందరు తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. కుల , ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లో అలసత్వం వహించకుండా త్వరగా దరఖాస్తుదారులకు ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పెండింగులో లేకుండా పరిష్కరించాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. రెవెన్యూ అధికారులతో పాటు కంప్యూటర్ ఆపరేటర్లను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి, వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో వున్న మండల మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంల మండల తహసిల్దార్ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేసిన పనులను తామే చేసినట్లు చెప్పడం హాస్యాస్పదం

*భువనగిరి రూరల్ జనవరి 9 ప్రభాతవార్త:*

పట్టణ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలోజిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ అమరేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎ.వి కిరణ్, మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య మాట్లాడుతూ బుధవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ వద్ద గతంలో కెసిఆర్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ వద్దకు వెళ్లి నీటిని విడుదల చేస్తూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి మేమే పనులు పూర్తి చేసి భువనగిరి చెరువులోకి నీటిని తీసుకు వస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అని కాళేశ్వరం ప్రాజెక్టు దండగ అని అబద్ధపు మాయ మాటలు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే కాళేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయడం హాస్యాస్పదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్బగాని వెంకట్, సందెల సుధాకర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి పాండు, కంచి మల్లయ్య, సింగిరెడ్డి నర్సి రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, ర్యకాల శ్రీనివాస్, తాడెం రాజశేఖర్, యండి ఇక్బల్ చౌదరి, యండి ఖాజం పెంట నితీష్, బాతుక అశోక్, నాగారం సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



## నూరుశాతం లక్ష్యాలను చేరుకోవాలి
## జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*

గ్రామాలాభివృద్ధి కొరకు ప్రభుత్వ ప్రాధాన్యాలను గుర్తించి నిర్ణిత సమయం లోగా నిర్దేశిత లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలోగా నూరుశాతం అస్తిపన్ను వసూళ్లను పూర్తి చేసి ట్రెజరీలో జమ చేయాలన్నారు. గ్రామపంచాయతీల్లో అన్ని అనుమతులు అన్‌లైన్‌లోనే జరగాలని, నిర్ణిత రుసుం వసూలు చేసి పారదర్శకమైన అనుమతులు ఇవ్వాలని, రికార్డులన్నీ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులుఅయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి పైపులైన్ల లీకేజీలను అరికట్టి రక్షిత మంచినీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, తడి, పొడి చెత్త సేకరణ ప్రత్యేకంగా వేరుగా చేపట్టి కంపోస్టు తయారీకి సెగ్రిగేషన్‌షెడ్లకు తరలించాలన్నారు. అదే విధంగా వైకుంఠదామాలనిర్వహణలో భాగంగా అక్కడ మౌలిక వసతులు కల్పించి చెట్లు నాటాలన్నారు. ప్రతి



గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో కూలీలకు డిమాండ్‌కు అనుగుణంగా పనులు కల్పించి లేబర్ రిపోర్టు పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలను సంరక్షించేలాప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వన నర్సరీలలో నాణ్యమైన ఈత, తాటి మొక్కలతో పాటు ఇతర మొక్కలను పెంచాలన్నారు. పెంపుడు వీధికుక్కలకు యాంటీరేబిస్ వ్యాక్సిన్ వేయించాలని, వాటి సంతాన నియంత్రణ జిల్లా కేంద్రంలో స్టెరిలైజేషన్ చేయించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే సహించేది లేదని, అస్తి పన్నుల వసూలను ప్రతి రోజు సమీక్షించుకొని యాజమానులకు డిమాండ్ నోటీస్ అందజేసి నూరుశాతంపూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘు వరావు, మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎంపిఓలు మాతంగిరమేష్, మోసిన్, శ్రీకాంత్‌రెడ్డి అయా మండలాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 13న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఎడ్ల బల ప్రదర్శన

### -అయల కమిటి ధర్మకర్త సూరప్రసాద్

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*

అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఈనెల 13న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి ఎడ్ల బల ప్రదర్శన, అన్నదానం, 14న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అలయ కమిటి ధర్మకర్త సూరప్రసాద్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూగ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి చతుర్ద వార్షికోత్స వం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమానికి



ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) హాజరవుతున్నట్లు తెలిపారు. ఎడ్ల బల ప్రదర్శన విజేతలకు ప్రథమ బహుమతి రూ.25,116, ద్వితీయ -20,116, తృతీయ రూ.1 5,116, చతుర్ద బహుమతిగా రూ.5,116లు అందజేయనున్నట్లు తెలిపారు. శైవాంగ శతాధిక ప్రతిష్టాచార్య దేవాద్రి కోటేశ్వరశర్మ నేతృత్వంలో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హనుమతు హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీల్లో పాల్గొనే వారు సెల్: 966658801, 9121943980లను సంప్రదించాలన్నారు.

## బిసి హాస్టల్ విద్యార్థినిలతో ఎంఇఓ భోజనం

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్ బిసి బాలికల సంక్షేమ వసతి గృహన్ని మిర్యాలగూడ ఎంఈఓ లావూరి బాలునాయక్ గురువారం సాయంత్రం అకస్మిక తనిఖీ చేశారు. హస్టల్ పరిసరాలను, వంట గదిని తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థినిలతో కలిసి ఎంఈఓ భోజనంచేశారు. హస్టల్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయన కొత్త మోనూ ప్రకారం భోజనం అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హస్టల్ వార్డెన్ కవిత తదితరులు పాల్గొన్నారు

## కేతావత్ శంకర్ నాయక్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

*:వేములపల్లి, జనవరి 08 ప్రభాత వార్త*



గిరిజన బిడ్డ, కాంగ్రెస్ పార్టీ ప్రీతీ పాత్రుడు పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు గా పార్టీ పటిష్టత కోసం పార్టీనే నమ్ముకొని సుదీర్ఘ కాలంగా ముందుండి పార్టీ అభివృద్ధికి,, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయా రాగ్యా నాయక్ తరువాత, పార్టీ కోసం అంతగా పనిచేసిన నాయకుడు మన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్. ఆయనకు అయన పార్టీ కోసం చేసిన కృషి ని గుర్తించి ఈ సారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, ఇప్పటికే జిల్లాకు రెండు పర్యాయాలు డిసిసి అధ్యక్షుడిగా పనిచేసారని. ఈసారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, అందుకు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ మార్ రెడ్డి లు అందుకు సహకరించాలని, వేములపల్లి మండలం మాలి కంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరినట్లు తెలిపారు. .

## నిఘా నేత్రాల ఏర్పాటుతో నేర నియంత్రణ

*వేములపల్లి . ప్రభాతవార్త:*



నేర నియంత్రణ, పరిశోధనలో నిఘా నేత్రాల పాత్ర కీలకమని వేములపల్లి పోలీస్ వలయాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పలువురు వర్తక, వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణ పరిశోధనలో ప్రతి నిఘానేత్రం 100 మంది పోలీసులతో సమానమని, వాటి ఏర్పాట్ల ఆవశ్యకతను వారికి వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, వ్యవస్థీకృత నేరాల అదుపులో పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని, మహిళలపై జరుగుతున్న అకృత్యాల నియంత్రణ, ర్యాగింగ్, ఈజ్ టీ ఈవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర నేరాల నియంత్రణ కు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య, జడరములు , మలి కంతరెడ్డి, సుధాకర్, వ్యాపారులు తదితరులున్నారు.

## నూతన తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలసిన బి ఆర్ ఎస్ నాయకులు

*:మాడుగులపల్లి, జనవరి 09 ప్రభాతవార్త*

.మాడుగులపల్లి నూతన తహ సీల్దార్ గా బాధ్యతలు స్వీకరి ంచిన శ్రీ రామ్ సురేష్ ను,మర్యాద పూర్వకంగా కల సిన, మాడుగులపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య. మాజీ జెడ్ పి, కో ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, సర్పంచుల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు మారుతి వెంకట్ రెడ్డి, పాముల పాడు మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసు, పాముల పాడు (బి ఆర్ ఎస్) గ్రామశాఖ అధ్యక్షులు చింత కాయల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## బిజెపి మండల అధ్యక్షునిగా రవికుమార్‌యాదవ్

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*



మిర్యాలగూడ బిజెపి మండల అధ్యక్షులుగా జంగిలి రవికుమా ర్‌యాదవ్ నియమితులైనట్లు గురువా రం తెలిపారు. ఈ సందర్భంగా రవి కుమార్‌యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా నాయకులు సజ్జల నాగిరెడ్డి, బంటు సైదులుకు కృతజ్ఞతలు తెలిపారు. బూత్‌స్థాయిలో నాయకులుకార్యకర్తలు శక్తి కేంద్ర ఇంచార్జిలను సమన్వయం చేసుకొని మిర్యాలగూడ మండలంలో బిజెపి పార్టీని బలోపేతం

## విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

### -షీటీమ్ ఎస్ఐ నరేష్

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*



విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ నరేష్ అన్నారు. గురువారం స్థానిక అబ్యాస్‌టెక్నో హైస్కూల్‌లోవిద్యార్థులకు ఫోక్స్ చట్టం, బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, ఎంవీయాక్ట్, ఎన్‌డిపిఎస్‌యాక్ట్, ర్యాగింగ్ నిషేద చట్టం, సైబర్ నేరాలపైఎస్ఐ అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు చిన్న పిల్లల ద్వారానే ఎక్కువగా జరుగుతున్నాయని, పరిచయంలేని వ్యక్తులు తినుబండారులు ఇస్తే తిరస్కరించాలని, ఎవరైనా మిమ్మల్ని ఇబ్బందిపెడితే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. గుర్తు తెలియనివ్యక్తుల వాహనాలపై ఎక్కరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మధు, ఉపాధ్యాయినీ ఉపాధాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పునరేకి కరణ శక్తులు ఏకం కావాలి

*మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య భారతదేశంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడినందున ప్రజాస్వామ్య పునరేకీకరణ శక్తులు ఏకం కావాలనిప్రజాస్వామ్య పరిరక్షణ సభ్యులు, సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, ముచ్చా రామారావు, రామయ్య, మౌజంహుస్సేన్, అంబటి నాగయ్యలు అన్నారు. వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్‌పై కొందరు అపరిచిత హిందుత్వవాదులు దాడి చేయన్ని నిరసిస్తూ గురువారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద లౌకిక ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాల నాయకుల అధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన బుక్స్ పేయిర్స్ కార్యక్రమంలో జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలోఉదయకుమారి, ప్రభాకర్, గణేష్, బక్కా శ్రీనివాసాచారి, సత్యనారాయణ, బిక్షమయ్య, రమణారెడ్డి, కుందా శ్రీనివాస్, కందుకూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి



తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. . అనంతరం ర్యాలీ ప్రాధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎడిషనల్ యస్పి నాగేశ్వరరావు ఆర్ టిఓ సురేష్ రేడ్డి, ఎం వి ఐలు యస్ .జయప్రకాష్ రెడ్డి , ఎ.ఆధిత్య ,ఎయమ్విఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంస్కృతిక సంబరాలను జయప్రదం చేయండి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

ఈనెల 23,24 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ప్రజానాట్యమండలి ప్రజా సాంస్క ృతిక సంబరాలను జయప్రదం చేయాలనిప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభల సందర్భంగాఈనెల 23 ,24 తేదీలలో సంగారెడ్డిలో జరిగే ప్రజా సంస్క ృతిక సంబరాల సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రదర్శన కోసం వెళుతున్నకళాకారునికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు.50 సంవత్సరాలు పైపడ్డ



కళాకారులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో కళాకారులకుఅవకాశం కల్పించాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి ఆడిటోరియంనిర్మించాలని డిమాండ్ చేశారు. దీనికోసం రాబోయే కాలంలో పోరాటాలకు ప్రజానాట్యమండి కళాకారులు, జానపద కళాకారులుసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, ఉపాధ్యక్షులు మామిడి నాగ సైదులు ,పఠాన్ మహబూబలి ,సహాయ కార్యదర్శినందిపాటి సతీష్, జిల్లా కమిటీ సభ్యులు దున్నభిమన్యు ,జనంపల్లి సాయికుమార్ ,కందుకూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు సమాయత్తం కండి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి తెలంగాణ జన సమితి కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మార్జున్ పిలుపునిచ్చారు. ఈరోజు సూర్యాపేట పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సూర్యాపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లా డుతు స్థానిక సంస్థలలో విద్యావతులైన నిజాయితీపరులైన యువకులను రాజకీయాలకు తీసుకొచ్చి వారిని ప్రోత్సహించి ఎన్నికల్లో నిలబెట్టాలని ఆయన పార్టీ నాయకులను కోరారు. నేటి పరిస్థితుల్లో రాజకీయాలు కొంతమంది చేతిలోనే బందీ అయిపోయి డబ్బులు మద్యం పంచడమే ఎ జెండాగా నడుస్తుందని వీటికి భయపడి విద్యావంతులయిన యువకులు రాజకీయాలకు దూరంగా పారిపోతున్న పరిస్థితి ఉన్నదని ఈ పరిస్థితిని మార్చుట కొరకు జన సమితి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామాలలో నిత్య పైరవీకారులు వివిధ దాన్దాలు చేసే వ్యక్తులు ఎన్నికలను గందరగోళపరుస్తూ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తారని వీటన్నింటి పట్ల అప్రమత్తంగా ఉండి నిరంతరం ప్రజలను చైతన్యవంతులు చేసే



కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్. పార్టీ జిల్లా కార్యద్శి బొడ్డు కిరణ్ గౌడ్ ,రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి , ఎస్ సి సిల్ జిల్లా కన్వీనర్ బచ్చలకురి గోపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, పెంపహాడ్ మండల కన్వీనర్ పాను గోత్ సూర్యనారాయణ , చివ్వేమ్ల మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయక్ , విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్, సూర్యాపేట మండల కోఆర్డినేటర్ ఏనుగు మదుసూధన్ రెడ్డి ,యువజన సమితి నియోజకవర్గ కన్వీనర్ బానోత్ సైదా నాయక్, పార్టీ జిల్లా నాయకులు మల్సూర్ పట్టణ ఎస్టీ సెల్ కన్వీనర్ దేవత సతీష్ మైనార్టీ సెల్ నాయకులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలపై ప్రజా అభిప్రాయాలు తెలియజేయాలి

నాగారం జనవరి 9 ప్రభాతవాప్తోలీస్



సేవలపై ప్రజా అభిప్రాయాలు తెలియజేసేందుకు క్యూఆర్ కోడ్ ను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది అని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. పోలీస్ సేవలపై ఎవరైనా అభిప్రాయాన్ని తెలియజే యాలంటే గూగుల్ క్రోమ్ లోకి వెల్లి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి పిటిషన్ ఎఫ్ఐఆర్ ఈ చలాన్ పాస్పోర్ట్ విచారణ ఇతర అంశాలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయవచ్చని సూచించారు. దీని ద్వారా పోలీసు వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సై ఐలయ్య హెడ్ కానిస్టేబుల్ వెంకన్న కానిస్టేబుల్ లావణ్య తదితరులు ఉన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

తుంగతుర్తి. జనవరి. 9. ప్రభాతవార్త




ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ అన్నారు గురువారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో పోలీసులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు మద్యం మత్తులో వాహనాలను నడపవద్దని అన్నారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు ప్రమాదాల నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు తప్పనిసరిగా వాహనాలకు నెంబర్ ప్లేట్ ఉండాలని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

## జడ్పీహెచ్ఎస్ లో వ్యాసరచన పోటీలు

తిరుమలగిరి జనవరి 9. ప్రభాతవార్త.



కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల తిరుమలగిరి లో తెలంగాణ గణితపురం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు లో భాగంగా మండల స్థాయి గణిత ప్రతిభా పాఠవ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, క్విజ్ కాంపిటీషన్, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ శాంతయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్ గణితపురం మండల అధ్యక్షులు దామల్ల ఎల్లయ్య ఉపాధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు సీనియర్ గణిత ఉపాధ్యాయులు నారాయణ వెంకన్న ఉమారాణి లక్ష్మణ్ ఇతర పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ రీసెర్చ్ జర్నల్ కు ఎంపికైన దామెర శ్రీనివాస్

తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ దామెర శ్రీనివాస్ పరిశోధనా పత్రం ఇంటర్నేషనల్ మల్టి డిసిప్లినరీ రీసెర్చ్ జర్నల్ లో ప్రచురితం కావడం అభినందనీయం అని గిగీగినీ రాష్ట్ర బాధ్యులు, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘనాయకులు అన్నారు. ఎ స్టడీ ఆన్ జాబ్ సాటిసఫాక్షన్ అండ్ ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ అమాంగ్ సెకండరీ స్కూల్ టీచర్స్ " అనే అంశంపై దామెర శ్రీనివాస్ రాసిన పరిశోధనా పత్రం మహారాష్ట్ర కు చెందిన ప్రో. వినయ్ శంకర్ రావు హేటోల్ సంపాదకత్వంలోని, అజంతా ప్రకాశన్ ముద్రితమైన "రాయల్ ఇంటర్నేషనల్ మల్టి డిసిప్లినరీ రీసెర్చ్ ,ళీళీవి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జాబితాలోని జర్నల్ వాల్యూం 13, ఇష్యూ 2 " లో ప్రచురితం అయింది. అంతర్జాతీయ జర్నల్ లో పరిశోధనా పత్రం ప్రచురితం కావడం పాఠశాల విద్యా రంగానికి గర్వకారణమని జిల్లా ఉన్నతాధికారులు, తిరుమలగిరి మండల వివిధ ఉపాద్యాయ సంఘ నాయకులు సోమయ్య, బోసుబాబు, జానయ్య ,పాఠశాల ఉపాద్యాయులు , లీనివీ శాంతయ్య, మండలం లోని పలువురు గజెట్టెడ్ ప్రధానోపాధ్యాయులు , మాశెట్టి శ్రీనివాసులు, అశోక్ రెడ్డి, దిళీళీ ఎంప్లాయిస్ నాయకులు డాక్టర్ మేడబోయిన లింగయ్య, ళీళీతి ఉద్యోగుల సంఘం బాధ్యులు తదితరులు అభినందించారు.

## మురికి కాలువ శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య పనులను ముమ్మారంగా చేపట్టారు 8వ వార్డు లో మురికి కాలువలను జెసిబి సాయంతో కాలువలో నిల్వ ఉన్న చెత్త చెదరని తొలగించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనస ూయ రాములు మాట్లాడుతూ తిరువ ులగిరి మున్సిపల్ ప్రజలందరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త మరియు పొడి చెత్త డస్ట్ బిన్లను వాడి పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండి లోనే వేయాలన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్స్ గుగులోత్ భాస్కర్ నాయక్ చిర్రబోయిన హనుమంతు వార్డు ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

## -సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త :*

పోచంపల్లి మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో పోచంపల్లి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి మూడు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కార్మికులకు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ద్వారా కార్మికులకు వచ్చే వేతనమే తక్కువ అంటే అందులో ఆరు నెలల నుండి మూడు నెలల వరకు వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే మల్టీపర్పస్ పేరు విధానంతో కార్మికులతో 8500 ఇచ్చి పరిశ్రమను ప్రభుత్వం దోచుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే గ్రామపంచాయతీ



కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించి వారికి కనీస వేతనాలతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి కార్మికుల యూనియన్ నాయకులు బాబు స్వామి శంకర్ సలీం జయమ్మ శారద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందు ఉండాలి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థులకు కబడ్డీ చదరంగం వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడుతూ... విద్యార్థులకు క్రీడలను ప్రారంభించి వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఉపయోగపడతాయని విద్యార్థులను చదువుతోపాటు ప్రోత్సహించాలని వారు అన్నారు క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి



బహుమతులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మక వ్యక్తికి తీయడం కోసం క్రీడలను ప్రోత్సహిస్తుందని, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అన్నది పోరాటాలే కాకుండా క్రీడలను నిర్వహిస్తుందని క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పిల్లాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మధు, పిటి వెంకటరెడ్డి విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఏర్పాటు

## -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీని పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కమిటీలో ఉపాధ్యక్షులుగా వనం వెంకటేశం, వంగూరి పాండు, మునుకుంట్ల చంద్రమోళి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గునీగంటి వెంకటేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కుక్క కుమార్, బిజిలి కుమార్ , పెందెం కైలాసం, ఏనుగు మల్లారెడ్డి ,సామల రాజిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ,కీర్తి సంజీవ ,రుద్ర సూర్యప్రకాష్, తాటి నరసింహ, కొండమడుగు బిరయ్య సహాయ కార్యదర్శులుగా కడవేరు హనుమంత్, తడక వెంకటేశం, తంగేళ్ల మల్లేష్ , సయ్యద్ అజాస్, పాండు, వేముల నరేష్, జిక్కి యాదగిరి ,మద్ది గోవర్ధన్ రెడ్డి, సభ్యులుగా ఆటిపాముల ధర్మేంద్ర ,తాటి ప్రభాకర్ ,మస్నం ప్రసాద్ ,కూరపాటి వెంకటేశం, ముషం శ్రీనివాస్ ,అశోక్, కప్పల జంగయ్య, గొడుగు యాదగిరి, కొమ్ము సందీప్, గద్దస్ నరేష్ సభ్యుడుగా ప్రకటించడం జరిగింది.

# నేటి నుంచి ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ముక్తాపూర్ గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మరియు చింత బావి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 నేటి నుంచి ఈ నెల 16 వరకు నిర్వహించబోతున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బి, సురేష్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

# టీపీజేఏ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ (టీపీజేఏ) జిల్లా క్యాలెండర్ 2025ను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, కోశాధికారి మోగిలిపాక కనక రాజు, ఉపాధ్యక్షులు కృపానగర ఫణిదర్, గుజ్జ నరేష్, సహాయ కార్యదర్శి ఎం.డీ జాకీర్, ప్రచార కార్యదర్శి క్రరె గణేష్, దేశ్ పాండే నరసింహ సభ్యులు జర్నలిస్ట్ లు అభిలాశ్, నిమ్మల సురేశ్, కిషన్ ,పాల్గొన్నారు

# జిట్ట బాలకృష్ణారెడ్డి విగ్రహం ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

ఈ నెల 12వ తేదీన ఆదివారం రోజున భువనగిరి అమరవీరుల స్థూపం పక్కన జిట్ట బాలకృష్ణారెడ్డి విగ్రహ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైసగోని వెంకటేష్ గౌడ్, ముద్దం సత్యం యాదవ్, బలం రామకృష్ణ చేరాల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.






# తపస్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎంఈఓ

*తుర్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్ ఆర్ సి కార్యాలయం ఆవరణలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఎంఈఓ మాలతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను నైతిక విలువలు పెంపొందించుటలో తపస్ ఉపాధ్యాయ సంఘం ముందు వరుసలో ఉంటుందని అన్నారు. తుర్కపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో జాతీయ బావ జలం ఆవశ్యకత ఉందని అన్నారు. తపస్ మండల అధ్యక్షురాలు బండ మంజుల మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు సత్వరం పరిష్కరించబడతాయని, విద్యార్థులలో ఉన్నత విలువలు పెరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి సైదులు, ప్రాథమిక సభ్యులు మీనా, దీప్తి, విజయ్ కుమార్, లక్ష్మణ్ ,ఎమ్మార్సీ సిబ్బంది శ్రీనివాస్, జహంగీర్ పాల్గొన్నారు

# నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన మండల ఉపాధ్యక్షుడు

*తుర్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ను గురువారం మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంధ మల్ల గ్రామ శాఖ ఓబిసి అధ్యక్షుడు జూపల్లి తిరుపతి, రమణ బోయిన నాగేష్, శాగ మల్లేశం ,తుప్పుడు మల్లయ్య, కడవెరుగు కనకయ్య, చెక్కల ఆంజనేయులు, మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నూతన ఏసు బెరాక ప్రార్థన మందిరం ప్రతిష్టాపనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*రాజాపేట జనవరి 9 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలోని అంబెడ్కర్ కాలనిలో నూతన బేరాక ఏసు మందిర ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతన ఏసు మందిరానికి ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,క్రిస్టియన్ సోదరి సోదరులు పాల్గొన్నారు.



# నిరుపేద వ్యవసాయ కార్మికుల కు, కూలీలకు రూ 12 వేలు ఇవ్వాలి

**నిరుపేద వ్యవసాయ కార్మికుల కు, కూలీలకు రూ 12 వేలు ఇవ్వాలి**

**లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి**

**ప్రభుత్వ విధానాలు ప్రకటించాలి**

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 9, ప్రభాతవార్త*



: భూమిలేని పేద వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయల సంక్షేమ పథకాన్ని వెంటనే విడుదల చేయాలని అందుకు అన్ని వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం కార్యాలయం అమరవీరుల స్మారక భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో "వ్యవసాయ కార్మికులుపాలకుల వాగ్దానాలుసంక్షేమ పథకాల అమలు" అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజుల పని ఉపాధి పోందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానా లను దూరం చేస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులు కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని గత ప్రభుత్వాన్ని కోరిన పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరు తో 12 వేల రూపాయల పథకాన్ని తక్కువ చేసి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం, ఐద్వా జిల్లా నాయకురాలు ఇందిరాల త్రివేణి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) రావు ల సత్యం, నాయకులు జడ వెంకన్న, పాశం వీరబాబు, దోస పాటి బిక్షం, గుండు సైదులు, పాశం వెంకట్ నారాయణ, మీసా ల వీరబాబు, రచయితల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షు లు కృష్ణమూర్తి. పిన్నపు రెడ్డి వెంకటరెడ్డి, నాయకులు చిన్నం వీరమల్లు, సూర్యానారాయణ, వెంకన్న, ఇతర పార్టీల నాయకు లు పాల్గొన్నారు.

# పట్టుదలతో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## విద్యార్థులపై తల్లిదండ్రులుదృష్టి సారించాలి

*నేరేడుచర్ల, జనవరి 9: ప్రభాతవార్త*

విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూర్యాపేట జిల్లా డీఐఈఓ భానునాయక్ అన్నారు. గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ. ఇంటర్ చదివే విద్యార్థులపై అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవరం ఎంతైన ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సమయం ఉన్నప్పుడు కళాశాలకు వచ్చి తమ పిల్లల చదువు, అతని ప్రవర్తన గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈవయస్సులో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోతే పక్కదాటి పట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. మనందరి లక్ష్యం ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. దీని కోసం ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య 90 రోజుల ప్రణాళికను తయారు చేసి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసు ్నారని అం్నారు. దీనికి విద్యార్థులు, సహ ారించాలని కోరాం ు. విద్యాం ్థలను సెల్ఫోన్లకు దూరంగా ఉం చాలని, లేని పక్షంలో భవిష ్యత్తు అందకారమయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, ప్రణతి. నర్సింహారావు, లైబ్రేరియన్ జానకిరామ్ రెడ్డి, పేరెంట్స్ సైదులు, కృష్ణయ్య, వెంకన్న, రేవతి, జానకమ్మ, ఉపేందర్, లక్ష్మయ్య, దేవయ్య, మధు, బిక్షం తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమీ లేదు

*గరిడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండలంలోని కోనాయిగూడెం గ్రామంలో దోస పార్టీ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బి ఆర్ ఎస్ పార్టీపై విసుకు చెందిన తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. అధికారంలోకి వస్తే తెలంగాణలో ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. హామీలపై రోజుకో మాట చెబుతూ వాయిదాలు వేస్తున్నారు తప్ప అమలు చేయటంలో చిత్తశుద్ధి కనిపించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్ని పూర్తిస్థాయిలో అమలు చేసి స్థానిక ఎన్నికలకి సన్నద్ధం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, జిల్లా కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం, మాజీ సర్పంచ్ యామి గాని వెంకటేశ్వర్లు, మండల కమిటీ నాయకులు అర్జున్, దోసపాటి భిక్షం, మండవ సైదులు, యానాల సోమయ్య, మాజీ ఎంపీటీసీ సుశీల, శ్రీనివాస్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

*హుజూర్నగర్టౌన్ జనవరి 9 ప్రభాతవార్త*

హుజూర్నగర్ సివిల్ కోర్టులో పెండింగ్లో ఉన్న 9 వేలకుపైగా కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ అనా ్నరు. గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జడ్జిని కలిసి పూలబొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులతోపాటు సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అదనపు కోర్టుల మంజూరు అవసరమని, అలాగే సిబ్బంది మంజూరు కోసం న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు, జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరాలన్నారు. తెలంగాణ రాష్ట్ంలోనే అనేక కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉండటం వల్ల కేసుల పరిష్కారం ఆలస్యమవుతుందని తె లుపుతూ హుజూర్నగర్కు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు అనుమతి, మంజూరు తెచ్చుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయవాదులకు క్రికెట్ కిట్ను బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ ్య, అధ్యక్షుడు సాముల రామిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార ్యక్రమ ంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావ ు, నారపురాజు శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరంావు, కుక్కడపు బాలకృష్ణ, నట్టె సత ్యనారా సురే ష్కువ ార్, నా గరాజుఒ ాయ క్, పసుపులేటి వీరు, సైదా హుస్సేన్, విజికె. మూర్తి, వెంకటేష్ నాయ ుక్, కొట్టు సురేష్, ( కాంతికు మార్, నారాయ ుణరెడ్డి, ఎం .ఎస్. రాఘవం ావు, నాగూర్ బాషా తదితరులు పాల్గొన్నారు






# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు జనవరి 9 ప్రభాతవార్త*



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, అభిషేకములు, దత్తాత్రేయస్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవి ష్ణువర్ధ న , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సంక్షేమమే లక్ష్యం

*గరిడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త*



: వినియోగదారుల సంక్షేమమే లక్ష్యం పనిచేస్తున్నట్లు మైలార్ శెట్టి సైదమ్మ ఫిల్లింగ్ స్టేషన్ అధినేత రాజీవ్, గడ్డిపల్లి శ్రీ నాగ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని పెంద్యాల నాగరాజు అనా ్నం ు.మండలంలోని కీతవారిగూడెం, గడ్డిప ల్లి లో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వారు రైతులకు, వాహనదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ సైదులు, పలువురు వాహనదారులతో పాటు బంకు సిబ్బంది పాల్గొన్నారు

# ఔబిజెపి అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

*గరిడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త*



: బిజెపి మండల అధ్యక్షులుగా గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన కుక్కలకు వెంకటేశ్వర్ల గౌడ్ ఎన్నికయ్యారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. వెంకటేశ్వర్లు ఇప్పటివరకు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుత ున్నారు. ఇప్పుడు పార్టీ ఆయనను మండల అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బిజెపి నల్గొండ పార్లమెంట్ ఇన్చార్జి శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా శ్రీలత రెడ్డి, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

*మోతె, జనవరి9, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శ్రీవాణి, ఏసిడిపివో కిరణ్మయి, కార్యదర్శి బిందు అంగన్వాడీ టీచర్లు నాగమణి, అరుణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మయ ్య, విద్యార్ ్ధని, విద్యాం ్థలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ భూ నిర్వాసితుల జాతీయ రహదారిపై రాస్తారోకో

*చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త*

ట్రిపుల్ఆర్లో భూ నిర్వాసితులైన వలిగొండ, చౌటుప్పల్ మండలాలకు చెందిన రైతులు గురువారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఆందోళన కారులను అడ్డుకునే ప్రయత్నం చేయగా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంకు వెళ్లిన భూ నిర్వాసితులు ఆర్డిఓ లేకపోవడంతో కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం నాయకులు చింతల దామోదర్రెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఔటర్కు 28 కిలో మీటర్ల మేర ట్రిపుల్ ఆర్ నిర్మిస్తే ప్రభుత్వానికి వచ్చే లాభమేమిటీ.. 40 కిలో మీటర్ల మేర నిర్మిస్తే నష్టమేమిటని ప్రశ్నించారు. అటవీశాఖ భూమి లీసుకుంటే ఆ భూమిలో ఉండే మొక్కలు పోవడం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందన్నారు. భూములు కోల్పోయి రైతులు రోడ్డున పడ్డారని, ప్రభుత్వం



ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బేటి రాములు, గుజ్జుల సురేందర్రెడ్డి, మారుపాక లింగం, సందగళ్ల మల్లేశం, జాల వెంకటేశం, శ్రీశైలం, మైసయ్య, నరిసంహా, జంగయ్య, భారతమ్మ, బుచ్చమ్మ, పార్వతమ్మ, భార్గవి, జయమ్మ, లక్ష్మమ్మ, గుండెబోయిన వేణు, గుండెబోయిన పద్మమ్మ, పంకర్ల యాదయ్య, ఏసిరెడ్డి దయాకర్రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్రెడ్డి, నాగవెల్లి దశరథ, జనార్ధన్రెడ్డి, మల్లారెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, వల్లూరి బోగయ్య, ప్రభాకర్, జనార్ధన్రెడ్డి తదితరులున్నారు.

# గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి :

## పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి

*చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త*

గోరక్షణే లక్ష్యంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బాలక్రిష్ణ గురుస్వామి చేపట్టిన పాదయాత్ర చౌటుప్పల్ నుంచి గురువారం తిరిగి ప్రారంభించారు. జనవరి 25న చౌటుప్పల్కు చేరిన బాలక్రిష్ణ స్వామి పాదయాత్ర అనారోగ్య కారణాలతో చౌటుప్పల్లోని కింగ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. తిరిగి పూర్తిగా కోలుకున్న బాలక్రిష్ణ గురుస్వామి పాదయాత్ర ప్రారంభోత్సవంలో పుష్పగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి కరకమయలములచే జెండా ఊపి ప్రారంభించారు. గోభక్తులను గో ప్రేమికులను ఉద్దేశించి అనుగ్రహ భాషను చేశారు. గోమాతను రక్షించుకోలేకపోతదే గండం పొంచి ఉంటుందన్నారు. తక్షణం గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోవు పాలు, పెరుగు, నెయ్యి పంచగవ్యాల విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి



రాజు, దేవాలయ చైర్మన్ కాంశెట్టి భాస్కర్, బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్గుప్తా, మొగుదాల రమేష్గౌడ్, సుర్వి నర్సింహా, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, అంతటి రాము, దేవరపల్లి గోవర్ధన్రెడ్డి, దూడల భిక్షం, పెద్దగోని రమేష్గౌడ్, అనిల్, రాజేష్, కంచరకుంట్ల గోవర్ధన్రెడ్డి, గాంధీ గ్లోబుల్ ప్యామిలీ ప్రతినిధులు పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల సంధ్య, ముటుకుల్లోజు నీరజ తదితరులున్నారు.

# సంస్థాన్నారాయణపురం మండల బిజెపి అధ్యక్షునిగా సుర్వి రాజుగౌడ్

*సంస్థాన్నారాయణపురం, జనవరి 9 ప్రభాతవార్త*

సంస్థాన్నారాయణపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా సుర్వి రాజుగౌడ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజెపి పార్టీ సంస్థగత ఎన్నికల్లో భాగంగా క్రియాశీల సభ్యులు, బూత్ అధ్యక్షులందరి అభిప్రాయాలను స్వీకరించి మండల అధ్యక్షునిగా అల్లందేవిచెర్వుకు చెందిన సుర్వి రాజుగౌడ్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యునిగా చిమిర్యాల గ్రామానికి చెందిన దాసోజు వెంకటాచారి ఎన్నికయ్యారని రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లగొండ జిల్లా ఎన్నికల ఇంచార్జీ కట్టా సుధాకర్రెడ్డి తెలిపారు.



కాగా బిజెపి మండల అధ్యక్షనిగా ఎన్నికైన రాజుగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్రెడ్డి, దోనూరి వీరారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షత్రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు, భాస్కర నర్సింహా, వంగరి రఘు, జక్కర్తి భిక్షం, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, నందగిరి జగత్కుమార్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం పార్టీ బలోపేతం కోసం పాటుపడతానన్నారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా ఇటీకాల జాన్ రెడ్డి నియామకం

*మాడుగులపల్లి, జనవరి 09 ప్రభాతవార్త*

.బీజేపీ సంస్తాగత ఎన్నికలలో భాగంగా,మాడుగులపల్లి మండల నూతన బీజేపీ అధ్యక్షునిగా ఇటీకాల జాన్ రెడ్డి ఎంపికైనట్లు , బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బొమ్మకంటి నర్సింహా ను నియమించినట్లు, నల్లగొండ జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇటీకాల జాన్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు, పార్టీ సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.



# ఎస్.ఆర్ బి.జి.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల లో సంక్రాంతి వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 9, ప్రభాత వార్త:*

నేలమ్మ బంతి పువ్వైన వేళ చేతులన్నీ రంగవల్లులై కొలువు దీరిన వే ళఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో గురువారం సాంస్కృతిక మహిళాసాధికారత ఐ.క్యూ.ఏ.సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ముందస్తుగా రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహించారు.

# గంద్రవానిగూడెంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు

*:మాడుగులపల్లి, జనవరి 09 ప్రభాతవార్త*



.పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో,మాడుగుల పల్లి మండలంలోని,గంద్ర వాని గూడెం గ్రామం లో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 63 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించిన్నట్లు, 31 దూడలకు నట్టల నివారణ మందులను అందచేసినట్లు తెలిపారు ,మాడుగులపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమం లో గంద్రవాని గూడెం మాజీ సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,గోపాలమిత్ర సూపర్వైజర్ మొలలా శివారెడ్డి, గోపాల మిత్రులు,నరేందర్ ప్రభాకర్, సందీప్,నవీన్, రైతులు పాల్గొన్నారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ క్యాలెండర్ ఆవిష్కరణ

*చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త*



గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ రూపొందించిన నూతన సం.ర క్యాలెండర్ను మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు, గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ సంస్థ చైర్మన్ డా॥ గున్నా రాజేందర్రెడ్డితో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ మండల అధ్యక్షులు వెన్రెడ్డి సంధ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాణాల ప్రభాకర్రెడ్డి, కెవిబి.కృష్ణారావు, ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ సంస్థ ప్రతినిధులు పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల సంధ్య, చైతన్యరెడ్డి, రాజశేఖర్రెడ్డి, పవన్, నీరజ, ఝాన్సీరాణి, జయ, నీరజ, భవానీ, నవనీత, సువర్ణలక్ష్మీ, కీర్తన, పద్మ, ఐలమ్మ, శోభారాణి, శాలిని, అనూష, రమాదేవి తదితరులున్నారు.

# గాంధీ పార్కులో శివలింగం ఏర్పాటుపై సమీక్ష

*చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని గాంధీ పార్కులోని శివలింగం గురించి మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు గురువారం సమీక్షించారు. గాంధీ పార్కు సుందరీకరణ కార్యక్రమాల్లో భాగంగా శివలింగం సంబంధించిన అంశాలపై ఎంఎస్వి.ప్రసాద్ గురుస్వామితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, తాడూరి పరమేష్ తదితరులున్నారు.

# గోమాహా పాదయాత్రకు స్వాగతం పలికిన డా॥చినుకని శివప్రసాద్

*చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త*



గోరక్షణ భూ రక్షణ పర్యావరణ సంసరక్షణ మన బాధ్యత అని గోవులను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఆకాంక్షిస్తూ బాలక్రిష్ణగురుస్వామి కాశ్మీర్ నుంచి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గో సంరక్షణ పాదయాత్రకు శ్రీకారం చుట్టగా లింగోజిగూడెంలో తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా॥చినుకని శివప్రసాద్ కలిసి స్వాగతం పలికారు. ఆరోగ్యం పట్ల సంరక్షణ కోసం హోమియోపతి మందులను వారికి అందజేశారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

*చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీ కంఠ మహేశ్వరస్వామి సన్నిదానంలో స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మీసాల రవి, నెల్లికంటి హరిప్రసాద్, దేప శ్యామ్సుందర్ ముదిరాజ్, మహేష్లు అయ్యప్ప స్వాములను గురువారం ఘనంగా సత్కరించారు. గత 48 రోజులుగా నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఉప్పలయ్య, పబ్బు శ్రీనివాస్గౌడ్; ఊదరి లింగస్వామి, పల్లెకాడు దర్శన్, ఊదరి తిరుమలేష్, దోనూరి మల్లారెడ్డి, బుర్ర మహేస్, బ్రహ్మయ్య, లింగస్వామి, సోమరాజు, రాకేష్, లింగస్వామి, ప్రకాష్, ప్రణయ్, కిరణ్, శివతేజ్ తదితరులున్నారు.



## ఇంజ మహేష్ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి, మందకృష్ణ మాదిగ

రాజాపేట, జనవరి 9 (ప్రభాతవార్త




రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఎం. ఈ. ఎఫ్. యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి ఇంజా మహేష్ మాదిగకు, తెలంగాణ రాష్ట్ర, రోడ్లు భవనా ల సినీ ఆటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ లు గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కొండపల్లి సురేష్ కుమార్, పల్లెపాటి గౌరీ శంకర్ పాల్గొన్నారు. ఇంజ మహేష్ మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, పాత్రికేయ మిత్రులకు, అన్న తమ్ముళ్లకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏఈఓ ల జిల్లా అధ్యక్షునిగా పృథ్వీరాజ్ ఎన్నిక

తుర్కపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త



తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా తుర్కపల్లి కేంద్రంలో ఏఈఓ గా విధులు నిర్వహిస్తున్న కే పృథ్వీ రాజ్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షునిగా వెంకట్ టావు, ఉపాధ్యక్షులుగా ఎం ఉమావ మహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా డి రాజశేఖర్, కార్యదర్శిగా శివకుమార్, ఆర్గనైజి ంగ్ సెక్రటరీగా సరిత, పబ్లిసిటీ సెక్రటరీగా సురేష్, కోశాధికారిగా ఉదయ్ కిరణ్ ,ఈసీ మెంబర్లుగా ప్రణీత, ప్రణయ్ రెడ్డి, నవనీత, శివాని ,పకీర ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఏ ఈ ఓ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామస్తులు

తుర్కపల్లి ,జనవరి 9 (ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ పరిధిలోని బచ్చుల గూడెం గ్రామంలో గత 12 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన సిద్దగోని పరమేశం హేమలతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాలతి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో పనిచేస్తూ క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి గ్రామస్తుల ఆదరణ ఆప్యాయతను పొందడంలో సఫలీకృతమైనటువంటి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బిక్షమయ్య, భాశెట్టి విష్ణు, శ్రీశైలం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, వేణు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లలిత, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా ఇరుముడి మహోత్సవం

నాగారం జనవరి 9 (ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాములు ఇరుముడి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అయ్యప్ప స్వాములతో హోమం పూజలు నిర్వహించారు అనంతరం ఇరుముడులు కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరినారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మల్యాల అశోక్ వెంకన్న కత్తి స్వాములు కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## బడుగుల జీవితాల్లో వెలుగును నింపిన ఫాతిమా షేక్

ఆలేరు జనవరి 9 (ప్రభాతవార్త



రెండు శతాబ్దాల క్రితమే బడుగుల కు విద్యాబుద్ధులు నేర్పి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన తొలి తరం విద్యా దేవత ఫాతిమా షేక్ అని, ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మొహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. గురువారం ఆలేరు లోని రహదారి బంగ్లా లో ఫాతిమా షేక్ 194 వ జయంతిని ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబా పులే సావిత్రి లతో కలిసి,మహిళలకు,దళితులకు విద్యా బుద్ధులు నేర్పించిన తొలి తరం పంతులమ్మ అన్నారు. 1831 లో జన్మించిన ఆమె ఉన్నత చదువులు చదివి, ముంబై,పూణే లో తన అన్న ఉస్మాన్ షేక్ తో కలిసి పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు.ఆనాటి సమాజంలో పెనుభూతంగా మారిన, సతి సహగమనం,బాల్య వివాహాలు,మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త ఆమె అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమె త్యాగ నిరతిని గుర్తించి,ఆమె జయంతి వేడుకలను అధికారికంగా జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, మామిడాల భిక్షపతి, ఎం. డి.సలీం, మొరిగాడి మహేష్, ఎం. ఏ. ఇక్బాల్,షబ్బీర్, అద్వయ్య,ఆనంద్ కుమార్,ఫక్రుద్దీన్,అలీముద్దీన్, గౌస్,జమాల్,పరశు రాములు, వెంకటేష్, సిద్దులు,సాయి,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆలేరు జనవరి 9 (ప్రభాతవార్త



ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట కు చెందిన సంఘీ ఎల్లయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి అంజనేయులు 5000/,వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ 2000/ రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుల్ల నర్సింహులు, వట్టిపల్లి సిద్దిరాజు, కుల్ల సిద్దులు, జహంగీర్, ఖమ్మం పల్లి శివ కుమార్, శ్రీరాములు, గజరాజు ప్రకాష్,వస్పరి బాలయ్య, బర్గా మల్లయ్య, కుల్ల శేఖర్, , సంగి నాగరాజు,నవీన్ ఉత్త పవన్, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కలిసిన

ఆలేరు జనవరి 9 (ప్రభాతవార్త



హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో గురువారం మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లను కొలనుపాక మాజీ సర్పంచ్ బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ , బహుదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, బీ ఆర్ ఎస్ యాదగిరి గుట్ట మండల బీ సి సెల్ అధ్యక్షులు కొడె మహేందర్ వున్నారు.

## గణపురం యువజన సంఘం అధ్యక్షులుగా శ్రీకాంత్

రాజాపేట, జనవరి 9 (ప్రభాతవార్త



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో ఘనపురం యువజన సంఘం అధ్యక్షులు గా గురువారం గ్రామంలో జరిగిన ఎన్నికలో శ్రీకాంత్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా గణపురం సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా గణపురం నరేందర్, కోశాధికారి గణపురం మధు కోఆర్డి నేటర్స్ గణపురం బావనదం, గణపురం చక్రపాణి, గణపురం ప్రశాంత్, గణపురము అనిల్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎలక్షన్ ఆఫీసర్ గా గణపురం రాములు, గణపురం మార్కండేయ లు వ్యవహరించి నట్లు చెప్పారు. ఎన్నికైన వారిని అభినందించారు.

## మహిళ విద్య కోసం కృషి చేసిన ఫాతిమా షేక్

హుజూర్నగర్టౌన్ జనవరి 9 (ప్రభాతవార్త



భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళ విద్య కోసం కృషి చేసిన సావిత్రి భాయి పూలే, సమకాలీనురాలు ఫాతిమా షేక్ అని మైనార్టీ బాలికల గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ రహనాబేగం అన్నారు. దివంగత ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా గురువారం గురుకుల పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రహనాబేగం మాట్లాడుతూ సనాతన ముస్లిం కుటుంబంలో పుట్టి నాటి సాంప్రదాయాలనుకాదని, మహిళ విద్య కోసం ఎన్నో అవమానాలు ఎదుర్కొని వారి విద్య కోసం కృషి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో పేద కుటుంబాలకు వారి తల్లిదండ్రులను ఒప్పించి సమాజంలో స్త్రీకి విద్య ఎందుకు అనే ప్రశ్నకు సమాధానంగా ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని వారి విద్య కోసం తన ఇంటినే పాఠశాలగా మార్చి ఎన్నో అవమానాల ను భరించి విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. ఆమె కృషి, పట్టుదలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.

## ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతు హామీలను నెరవేర్చాలి

రాజాపేట, జనవరి 9 (ప్రభాతవార్త



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి గత 13 నెలలుగా తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ దామోదర్ కు వినతిపత్రం అందజేశారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు వెంటనే విడుదల చేయాలని, కౌలు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాజాపేట మండల తాసిల్దార్ దామోదర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు జెన్న సిద్దులు, రాజాపేట బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు సోమసాని చంద్రం చిగుళ్ల బీరయ్య, మార్గశివ, కాసోజు సంపత్ శ్రీహరి, గవ్వల సిద్దేశ్వర్, రమేష్, అంకతి శ్రీను, నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.5,000 ఆర్థిక సాయం జేసిన ఇంజ నరేష్

రాజాపేట, జనవరి 9 (ప్రభాతవార్త


రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో పేంట రామస్వామి అనారోగ్యంతో మరణించగా, ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ గురువారం కుటుంబ సభ్యులకు 5,000 రుపాయల ఆర్థిక సహాయాన్ని కుమారులైన పెంట భాస్కర్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పెంట రాజు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లెం పాండు, పేంట ఆంజనేయులు, గాంధాల సిద్దులు, పెంట దామోదర్, పెంట ప్రవీణ్, పేంట సిద్దులు,కుందన రాజయ్య, పెంట సత్యనారాయణ, పేంట శ్రీను, చక్రాల బాబు, పెంట పౌండరీకం, పెంట ప్రవీణ్, పెంట ఉపేందర్, కల్లెం సత్యనారాయణ, చేర్యాల నాగయ్య, చేర్యాల నరేష్, ఇంజ దాస్, చేర్యాల నాగరాజు, కాకల్ల సుధాకర్, రఘు, కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, కాల్వపల్లి పద్మశాలి సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# శ్రీవెంకటేశ్వరునికి వైభవంగా తిరుప్పావడ సేవా

మేళ్లచెరువు జనవరి 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా తిరుప్పావడ సేవా ఉత్సవం, 25వ తిరుప్పావై పాశుర పఠనములు, పారాయణములు, సప్త హారతులు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, దైవ నామస్మరణ భజనలు, మంగళ నీరాజనములు, మంత్రపుష్పములు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, రామాపురంలో వేంచేసియున్న రామాలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, తరుణ్‌దత్, రాధాకృష్ణమూర్తిశర్మ, తవా కిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకటకేశవాచార్యులు, శ్రీనివా శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, చీమలకొండ నాగవరప్రసాదశాస్త్రితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# హుజూర్‌నగర్‌కు బైపాస్ రోడ్డు

**- తీరనున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు**

**- అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి మిర్యాలగూడ– కోదాడ జాతీయ రహదారికి అనుసంధానంగా నూతన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం హైద్రాబాద్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నిర్ణయించారు. జడ్చర్ల నుండి కోదాడ వరకు జాతీయ రహదారి విస్తరించిన క్రమంలో హుజూర్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ విపరీతంగా పెరగడంతో ఈ బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రహదారి నిర్మాణం కోసం అధికారులతో, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన రహదారి నిర్మాణం చేపట్టాలని బైపాస్ రహదారి నమూనాను పరిశీలించి కోరారు. మిర్యాలగూడ, నేరేడుచర్ల, గరిడేపల్లి ప్రాంతాల నుంచి వచ్చే పెద్ద పెద్ద వాహనాలు, ఇతర లారీలు, రవాణ వాహనాలు హుజూర్‌నగర్ పట్టణంలోకి ప్రవేశించకుండా రాయి .నిగూడెం సమీపంలో ప్రారంభమయ్యే బైపాస్ రోడ్డు కోదాడ రోడ్డులో ఎన్ఎస్‌పి కెనాల్ వద్ద ప్రధాన రహదారికి అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మాణం త్వరలో సర్వే చేసి నిధులు రాగానే పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్అండ్‌బి అధికారి శ్రీధర్, ఇతర అధికారులను కోరడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస గౌడ్, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ భూ నిర్వాసితుల జాతీయ రహదారిపై రాస్తారోకో

చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త

ట్రిపుల్‌ఆర్‌లో భూ నిర్వాసితులైన వలిగొండ, చౌటుప్పల్ మండలాలకు చెందిన రైతులు గురువారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఆందోళన కారులను అడ్డుకునే ప్రయత్నం చేయగా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంకు వెళ్లిన భూ నిర్వాసితులు ఆర్డిఓ లేకపోవడంతో కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం నాయకులు చింతల దామోదర్‌రెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఔటర్‌కు 28 కిలో మీటర్ల మేర ట్రిపుల్ ఆర్ నిర్మిస్తే ప్రభుత్వానికి వచ్చే లాభమేమిటీ.. 40 కిలో మీటర్ల మేర నిర్మిస్తే నష్టమేమిటని ప్రశ్నించారు. అటవీశాఖ భూమి లీసుకుంటే ఆ భూమిలో ఉండే మొక్కలు పోవడం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందన్నారు. భూములు కోల్పోయి రైతులు రోడ్డున పడారని, ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బేటి రాములు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక లింగం, సందగళ్ల మల్లేశం, జాల వెంకటేశం, శ్రీశైలం, మైసయ్య, నరిసంహా, జంగయ్య, భారతమ్మ, బుచ్చమ్మ, పార్వతమ్మ, భార్గవి, జయమ్మ, లక్ష్మమ్మ, గుండెబోయిన వేణు, గుండెబోయిన పద్మమ్మ, పంకర్ల యాదయ్య, ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగవెల్లి దశరథ, జనార్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, కొప్పుల యాదిరెడ్డి, వల్లూరి బోగయ్య, ప్రభాకర్, జనార్ధన్‌రెడ్డి తదితరులున్నారు.




# సర్టిఫికెట్ల జారీలో జాగ్రత్తలు తీసుకోవాలి

## అసౌకర్యం కలగకుండా చూడాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట పట్టణంలోని మెడికల్ కాలేజీ లో గురువారండి ఆర్ డి ఏ సదరం సిబ్బంది, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఉన్న వివిధ విభాగాలకు చెందిన హెచ్చొడి లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలలో నిర్వహించే సదరం క్యాంప్ నందు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, క్యాంపుకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సదరం సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాటు జరిగిన క్యాంపు జరిగిన రోజున ఉన్న డాక్టర్ దే పూర్తి బాధ్యతని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నెలలో 345 స్లాట్స్ బుకింగ్ కాగా దానిలో స్లాట్స్ 216 మంది అర్హులు కాగా వారిలో 124 మందికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని మిగిలిన 42 మందికి వివిధ కారణాలవల్ల ఇవ్వలేక పోయామని తెలుపగా, దానికి గల కారణాలు వెంటనే తెలపాలని కలెక్టర్ ఆదేశించారు. సదరం క్యాంప్ నిర్వహణభధ్యతకు ఒక ప్రత్యేక అధికారి నియమించాలని జిజిహెచ్ సూపర్డెంట్ సత్యనారాయణకు కలెక్టర్ ఆదేశించారు. సదరన్ సర్టిఫికెట్స్ అర్హులైన వారికి అందాలని ఎలాంటి అవకతవకులకు పాల్పడిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి విభాగాలైన సర్జన్, రేడియాలజీ, అనస్తీషియా, ఆర్థోపెడిక్, కంటి విభాగం, ప్రసూతి విభాగం, పీడియాట్రిక్, విభాగాలకు చెందిన విభాగాధిపతి లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆస్పత్రిలోని ఆర్థోపెడిక్, జనరల్ విభాగంలో జరిగిన సర్జరీలను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి విభాగంలో డిసెంబర్ నెలలో 345 ప్రసవాలు జరగగా, దానిలో 137 సిజేరియన్ చేయడమైనదని, నార్మల్ డెలివరీలు 208 మందికి చేయడం జరిగిందని, కలెక్టర్కు వివరించారు. మైక్రో బయాలజీ విభాగంలో టెస్ట్ ద్వారా డిసెంబర్ నెలలో 1లక్ష 30 వేల మందికి రక్త పరీక్షలు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ తెలిపారు. బయో కెమిస్ట్రీ విభాగంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డిసెంబర్ నెలలో 8,966 పరీక్షలు జరగగా ,టీహబ్ నందు 54,337 మందికి (కిడ్నీ, లివర్, థైరాయిడ్ ,షుగర్) టెస్టు నిర్వహించినట్లు విభాగాధిపతి తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి కావలసిన పరికరాలు వివరాలు వాటి యొక్క అంచనాలను సిద్ధంచేసి తీసుకురావాలని సూపరెంట్ సత్యనారాయణకు కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల మర్యాదగా వివహరించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ జయలత ,హాస్పిటల్ సూపర్నెంట్ సత్యనారాయణ, డి ఎం హెచ్ ఓ కోటాచలం , డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల హెచ్చోడీలు, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సీత భాస్కర్

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



మండల ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మున్సిపల్ కేంద్రంలోని స్థానిక రమాదేవి ఫంక్షన్ హాల్ లో ఎన్నుకోవడం జరిగింది, ఈ యొక్క ఎన్నిక రిటైర్డ్ టీచర్ జిల్లా వెంకటేశం ఆధ్వర్యంలో జరిగింది అధ్యక్షునిగా సీత భాస్కర్ ఉపాధ్యక్షునిగా కడవేరి వెంకటేశం సూరపల్లి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా వేముల రాఘవేందర్, సహాయ కార్యదర్శిగా స్రవంతి, చిక్క మంగ , గోవర్ధన్ కోశాధికారిగా ఏలె హరిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

*హుజూర్ నగర్ రూరల్, జనవరి09, ప్రభాతవార్త:*



మండలంలోని లింగగిరి ప్రాథమిక పాఠశాలకు గూడెపు లీలావతి పదివేల రూపాయల విలువైన సౌండ్ సిస్టం ను గురువారం బహూకరించారు. పాఠశాలలో ని పిల్లల మానసిక ఉల్లాసానికి ఉపయోగకరంగా ఉంటుందని ఆమె భర్త గూడెపు నాగేశ్వరరావు జ్ఞాపకార్థం సౌండ్ సిస్టం అందజేసినట్లు తెలిపారు. దాత లీలావతి ని స్కూల్ హెచ్ యం గాయం ధనలక్ష్మి ఉపాధ్యాయుల తో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నజీమ అంజూమ్ , ఇందిరాల జ్యోతి, బి చందు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాసోత్సవాల సంధర్భంగా విశేషపూజలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి09, ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం సుప్రభాత సేవ, ప్రాత:కాలార్చన, మంజలి ఉత్సవం, గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామావళి తదితర నిత్యపూజలు సంప్రదాయ రీతిలో జరిపారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి ఇరవై ఐదవ పాశురం విన్నవించారు . అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరిగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా:

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన బిట్టు జానకి రాములు భార్య బిట్టు కళావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆమె దశదినకర్మల్లో నల్గొండ లోక్ స భ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బీలిళి) తో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానన్నారు. ఆయన వెంట పీసీసీ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుము ల శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ నాయక్, కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్, నర్సిరెడ్డి, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్, పద్మ, మర్ల అనిల్ కుమార్ రెడ్డి తదితరులున్నారు.

## వేములపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పెదమాం భరత్ నియమాపకం

*వేములపల్లి , జనవరి 09 ప్రభాతవార్త:*

ఈరోజు నల్గొండ జిల్లా లో వ్యాప్తంగా వివిధ మండలాలకు అధ్యక్షులను బీజేపీ జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి కట్టా సుధాకర్ రెడ్డి ప్రక టించారు వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా పెదమాం భరత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రక టనలో తెలిపారు. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన పెదమాం భరత్ గతంలో విద్యార్థి దశ నుండి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, మిర్యాలగూడ పట్టణంలో కీలకంగా పని చేశారు భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షునిగా అసెంబ్లీ కన్వీనర్ గా ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ అందరికీ ఆప్తుడిగా మంచి పేరు ఉంది. తన నియమాపకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, చిల్లంచర్ల అభి, హనుమత్ రెడ్డి, సాంబమూర్తి గార్లు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన మీద ఉంచే నమ్మకానికి తప్పకుండా పార్టీ బలోపితానికి పనిచేస్తారని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.



## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా నారపరెడ్డి నియామకం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి09, ప్రభాతవార్త:*

బిజేపీ పార్టీ హుజూర్ నగర్ మండల అధ్యక్షుడు గా అమరవరం గ్రామానికి చెందిన గంగసాని నారపరెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం బిజెపి క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర నాయకుడు , సూర్యాపేట జిల్లా బిజెపి ఎలెక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ నాగురావు నామాజీ ఉత్తర్వులు జారీ చేశారు. నారపరెడ్డి గతంలో బీజేపీ మ ండల పార్టీ ప్రదాన కార్యదర్శి గా పనిచేశాడు. ఈ సందర్భంగా నారపరెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరి ంచిన బిజెపి పార్టీ నల్గొండ పార్లమెంట్ ఇన్చార్జి శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి ని అదికారంలోకి తేవటానికి పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి గ్రామస్థాయినుంచి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని చెప్పారు.



## జెపి మండల అధ్యక్షుడు గా నారాయణదాసు నాగరాజు

*తుంగతుర్తి.జనవరి.9. ప్రభాతవార్త*



తుంగతుర్తి మండల బిజెపి అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నారాయణదాసు నాగరాజును నియమించారు ఇటీవల బిజెపి రాష్ట్ర కమిటీ మేరకు నూతన మండల అధ్యక్షుల ఎంపిక గురువారం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా ఎంపికైన నాగరాజు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు తన ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు. బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు. సంకినేని వరుణ్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు

## మీ సేవ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన తహశీల్దార్

*. తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రాన్ని మండల తహశీల్దార్ బి. హరి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి, సర్టిఫికెట్లపై ఎక్కువ మొత్తంలో ఫీజు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ వెంట ఆర్ఐ సుజిత్ రెడ్డి, మండల సర్వేయర్ జోసఫ్ మరియు జూనియర్ అసిస్టెంట్ అశోక్ మీసేవ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యువత సమాజంలో రుగ్మతల ను రూపుమాపేందుకు కృషి చేయాలి.

*నాగారం జనవరి 9 ప్రభాతవార్త*



యువత సమాజంలో రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా డిఎస్పి రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా కబడ్డీ వాలిబాల్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రఘువీర్ రెడ్డి ఎంపీడీవో మారయ్య ఎస్సై ఐలయ్య కాంతి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విక్రమ్ అధ్యక్షులు చిరంజీవి ఉపాధ్యక్షులు ఉపేందర్ కూరం వెంకన్న దేవరకొండ మురళి చంద్రశేఖర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సీత భాస్కర్

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

మండల ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మున్సిపల్ కేంద్రంలోని స్థానిక రమాదేవి ఫంక్షన్ హాల్ లో ఎన్నుకోవడం జరిగింది, ఈ యొక్క ఎన్నిక రిటైర్డ్ టీచర్ జిల్లా వెంకటేశం ఆధ్వర్యంలో జరిగింది అధ్యక్షునిగా సీత భాస్కర్ ఉపాధ్యక్షునిగా కడవేరి వెంకటేశం సూరపల్లి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా వేముల రాఘవేందర్, సహాయ కార్యదర్శిగా స్రవంతి, చిక్క మంగ , గోవర్ధన్ కోశాధికారిగా ఏలె హరిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.